APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 89 | ఆగస్టు 20 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది: పవన్



అమరావతి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరంగా అత్యధిక కాలం కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సేవలందిస్తున్నారని వ్యాఖ్యానించారు. నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భారత ఆర్థిక ప్రస్థానం మరింత బలోపేతమైందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు.

## బీసీలకు 34-శాతం రిజర్వేషన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది.. యనమల ధ్వజం

అమరావతి : బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. ఈ చొరవ తీసుకున్నందుకు ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేశ్‌కి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం అమరావతి వేదికగా యనమల మీడియాతో మాట్లాడారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్ల నిర్ణయంపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ప్రజలను మభ్యపెట్టేందుకే 2019 డిసెంబర్‌లో ఓ జీవో (+బా) జారీ చేశారని యనమల రామకృష్ణుడు ప్రస్తావించారు. రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఉందని తెలిసినప్పటికీ, అప్పుడు అధికారంలో ఉన్న అదే పార్టీ కోర్టుకెళ్లడమనేది హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. అలాంటి తీర్పు వచ్చిన తర్వాత కోర్టులో రివిజన్ లేదా రివ్యూ పిటిషన్‌ను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎందుకు దాఖలు చేయలేదు? అని యనమల ప్రశ్నించారు. జగన్ ఎందుకు మౌనంగా ఉండిపోయారు? అని నిలదీశారు. ఇది ఉద్దేశపూర్వకంగా బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. ముందుగా, బీసీల సంక్షేమంపై, తాను నిర్లక్ష్యం చేసినందుకు వారికి వెంటనే క్షమాపణలు చెప్పాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల వేళ కూటమి బిగ్ ట్విస్ట్, వైసీపీ వాట్ నెక్స్ట్..!!

ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. కూటమి ఏకపక్షంగా విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. అటు వైసీపీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. వైసీపీ ఏం చేయబోతుందనేది కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. ప్రభుత్వం అధికారికంగా ఈ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్ల అమలుకు నిర్ణయించింది. అర్బన్ - రూరల్ ప్రాంతాల్లో ఏ మేర అమలు చేయాలో డిసైడ్ అయింది. అదే విధంగా మేయర్, మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్దతిలో నిర్వహించాలని నిర్ణయించింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను రాబట్టేందుకు పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను అత్యవసరంగా నిర్వహించాలని తీర్మానించింది. చట్టంలోని నిబంధనల మేరకు బీసీ రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయాలు ఇదే సమయంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా.. ప్రస్తుతం వారి రిజర్వేషన్లు యథతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం చెబుతోంది. కాగా.. ఇప్పటివరకు ఉన్న 13 జిల్లా పరిషత్‌లను 28 జిల్లా పరిషత్‌లుగా పెంచడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిల్లాల విభజనకు అనుగుణంగా జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం కానుంది. మూడు పార్టీలు స్థానిక ఎన్నికల్లో సీట్ల పంపకాల పైన ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే, అటు వైసీపీ సైతం ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఈ మేరకు ముఖ్య నేతలకు మాజీ సీఎం జగన్ కీలక దిశా నిర్దేశం చేసారు. అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు దసరా కావటం తో.. అక్టోబర్ తొలి వారంలో మున్సిపల్.. చివరి వారంలో పంచాయితీ ఎన్నికలు పూర్తి చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలు ఇప్పుడు కూటి - వైసీపీ మధ్య ప్రతిష్ఠాత్మక పోరుగా మారుతోంది.

## ఏపీ లో థర్డ్ ఫ్రెంట్: వ్యూహాలకు పదును..

వచ్చే ఎన్నికల నాటి కి రాష్ట్రంలో రాజకీయ వ్యూహాలు మారుతున్నాయా? ముఖ్యంగా చిన్న చితకా పార్టీలు చేతులు కలపనున్నాయా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ కూడా జోరుగా సాగు తున్నట్టు చెబుతున్నారు. ప్రస్తుతం మూడు పార్టీలైన టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిగా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో నూ ఈ మూడు పార్టీలు బలమైన పోటీ ఇవ్వనున్నాయి. ఇక, వైసీపీ ఒంటరి పోరువైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. నిజానికి గత కొన్నాళ్లుగా వైసీపీతో చెలిమికి కొన్ని పార్టీలు మొగ్గు చూపాయి. ముఖ్యంగా కమ్యూనిస్టులు, జై భారత్ భీం పార్టీ వంటివి వైసీపీతో కలిసి ముందుకు సాగాలని అనుకున్నాయి. కానీ, ఆ అవకాశం వైసీపీ ఇవ్వట్లేదని తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. ఆ పార్టీతో జట్టు కట్టాలని అనుకున్నా.. అసలు ఎక్కడా పార్టీ పరిస్తితి పద్ద చోట నుంచి లేచే ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ పార్టీ వైపు ఎవరూ తొంగి చూడడం లేదు. దీంతో తృతీయ ప్రత్యామ్నాయం ఏర్పాటుపై పార్టీలు దృష్టి పెట్టాయి. దీనిలో భాగంగా ఇటీవల తిరుపతి, విజయవాడల్లో సమావేశాలు జరగడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. కమ్యూనిస్టులు కలివిడిగా ముందుకు సాగడంతో పాటు.. మాజీ ఐపీఎస్ వెంకటేశ్వరరావు పెట్టబోయే(?) పార్టీ సహా.. ఆమ్ ఆద్మీ, బీఎస్పీ, మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ నేతృత్వంలోని రిపబ్లికన్ పార్టీ, జైభారత్ భీం సహా.. మరికొన్ని పార్టీలు చేతులు కలిపేందుకు రెడీ అయ్యాయి. ఇదే విషయాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు వెల్లడించడం గమనార్హం. అలానే మాజీ ఐపీఎస్ వెంకటేశ్వరరావు కూడా చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి తృతీయ ఫ్రంట్ ఏర్పాటుపై త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. తృతీయ ఫ్రంట్ కనుక రంగంలోకి దిగితే.. ప్రధానంగా వైసీపీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. సహజంగానే ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలిపోయి.. ఈ తృతీయ పక్షం పార్టీలకు పడే అవకాశం ఉందని.. తెలుస్తోంది. నియోజకవర్గానికి 5 నుంచి 10 వేల ఓట్ల మధ్యలో చీలిపోయినా.. అది కూటమి పార్టీలకు మేలు చేస్తుందని అంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి పెద్ద ప్రమాదం తప్పదన్న లెక్కలు వస్తున్నాయి. ఇక, కూటమి విషయాని కి వస్తే.. వ్యతిరేక ఓటు బ్యాంకు చీలిపోతే..మరోసారి కూటమి అధికారంలోకి రావడం తథ్యం. ఇక, అధికారమే పరమావధిగా తృతీయ కూటమి ఏర్పడుతున్నా.. అది సాధ్యం కాకపోవచ్చు.

## సీఎంల 20 గంటల పని పరుగులు తీస్తోందా ప్రగతి ?



ముఖ్యమంత్రులను ప్రధానులను ప్రభుత్వాలకు కెప్టెన్లుగా భావిస్తారు. వారి నాయకత్వంలోనే ప్రభుత్వ పాలన సాగుతుంది. వారి నిర్ణయాలు ఆదేశాలే పాలన మీద ప్రభావం చూపిస్తాయి. అందువల్ల ప్రభుత్వ సారధుల మీదనే అందరి దృష్టి ఉంటుంది. మంత్రివర్గం అంతా ఒక జట్టు అయితే నడిపించే నాయకుడే ముఖ్యమంత్రి అయినా ప్రధాని అయినా అని చెప్పాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే గతంలో సంగతి ఎలా ఉన్నా ఇపుడు చాలా మంది ముఖ్యమంత్రులు మాత్రం బాగానే పనిచేస్తున్నారు. మంచి ముఖ్యమంత్రులుగా అనిపించుకోవాలని చూస్తున్నారు. తాము పనిమంతులు అన్న ఇమేజ్ కోసం కష్టపడుతున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు అనేక మంది ముఖ్యమంత్రులు గంటలకొద్దీ పని చేస్తున్నారు. రోజుకు ఇరవై నాలుగు గంటలు ఉంటే అందులో అతి తక్కువ సమయం మాత్రమే తమ సొంతానికి ఉంచుకుని మిగిలిన కాలమంతా ప్రజా సేవకే కేటాయిస్తున్నారు. ఇదిలా ఉంటే మూడు నెలల క్రితం తమిళనాడులో అధికారం చేపట్టిన టీవీకే అధినేత విజయ్ ఇరవై గంటలు పనిచేసే సీఎం గా ఆయన మంత్రివర్గంలోని సహచరుడు అధవ్ అర్జున చెప్పారు. విజయ్ రోజుకు 18 నుంచి 20 గంటల పాటు పనిచేస్తారు అని ఆయన ఇండియా టుడే కాంక్లేవ్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ దిన చర్య తెల్లవారుజామున నాలుగు గంటలకే మొదలవుతుందని చెప్పారు. వివిధ శాఖ పనితీరుని ఆయన అప్పటి నుంచే ఆరా తీస్తారని అన్నరు. అంతే కాదు మొదటి రోజు నుంచి ఈ రోజు దాకా సీఎం విజయ్ సెక్రటేరియట్ లోనే ఒక్క రోజు కూడా ఆగకుండా పనిచేస్తున్నారు అని చెప్పారు విజయ్ ఒక పని తరువాత మరో పని అంటూ మొత్తం బిజీగానే గడుపుతారు అని అధవ్ అర్జున చెప్పడం జరిగింది. అధవ్ అర్జున చెప్పినది వింటే విజయ్ బాగా కష్టపడుతున్నారు అని భావించాలి. రాజకీయాలకు కొత్త అయిన ఈ ప్రముఖ నటుడు తనకంటూ రాచమార్గం శాశ్వతంగా చేసుకోవడానికి ఈ కసరత్తు చేస్తున్నారు అని కూడా అంటున్నారు. అలాగే ప్రజా సమస్యల పట్ల ఆయన నిబద్ధత కూడా చాలానే ఉందని అంటున్నారు. ఇది మంచి పరిణామమే అని చెబుతున్నారు. ఇక తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాను అని తాజాగా ఒక సభలో చెప్పారు. తాను ప్రజల కోసమే కష్టపడుతున్నాను అని ఆయన అన్నారు. తాను నిరంతరం తెలంగాణా అభివృద్ధి కోసం ఆలోచిస్తాను అని తనకు కుటుంబం అంటే ప్రజలే అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తనది సోషల్ జస్టిస్ విధానం అన్నారు. తాను అన్ని వర్గాల అభ్యున్నతిని కోరుకుంటాను అని కూడా అన్నారు. ఆ విధంగా చూస్తే రేవంత్ రెడ్డి అతి ఎక్కువ గంటలు ఒక రోజులో పనిచేసే సీఎం గా చూడాల్సి ఉంటుంది. విజయసాయి అధికారిక ప్రకటన చంద్రబాబు నంబర్ వన్ : ఈ విషయంలో ఎవరికీ తగ్గని వారు చంద్రబాబు. అసలు ఆయన ఈ విధంగా బెంచ్ మార్క్ ని సెట్ చేసిన వారు. 45 ఏళ్ళ వయసులో ఉమ్మడి ఏపీకి సీఎం గా ఉండగానే రోజుకు 18 గంటలకు పైగా పనిచేయడం అలవాటు చేసుకున్నారు. అంతే కాదు ఆ రోజులలో చంద్రబాబుది ఒక నినాదం ఉండేది. తాను నిద్రపోను మిమ్మల్ని నిద్రపోనీయను అన్నది. అలా అధికార యంత్రాంగంతో ఆయన పనిచేయించేవారు కూడా. ఇక 76 ఏళ్ళ వయసులో ఈ రోజుకు కూడా చంద్రబాబు గంటల తరబడి పనిచేయగలరు. ఆయన ఆ విషయంలో దేశంలోనే అందరికీ ఆదర్శంగా తీసుకోవాల్సి ఉంది. బాబు కంటే చిన్న వయసు వారు ఎక్కువ కష్టపడితే పడొచ్చు కానీ బాబు వారితో సమానంగా పనిచేయడం ఈ ఏజ్ లో అంటే గ్రేట్ అనే చెప్పాలని అంటున్నారు. ఇక దేశంలో అనేక మంది ముఖ్యమంత్రులు ఈ స్థాయిలో కాకపోయినా రోజులో అత్యధిక సమయం ప్రజా సేవలో ఉంటున్నారు. ఆ విధంగా వారు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు అని చెప్పాలి. అదే విధంగా చూస్తే ప్రధాని నరేంద్ర మోడీ రోజులో కేవలం మూడు గంటలు మాత్రమే నిద్ర పోతాను అని ఇటీవల తెలియచేశారు. అంటే ఆయన 22 గంటలు రోజులో కష్టపడతారు అన్న మాట. ఇది అతి పెద్ద రికార్డు. పైగా 2001లో గుజరాత్ కి సీఎం అయిన దగ్గర నుంచి మోడీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు, అంతలా నిబద్ధతతో ఆయన పనిచేస్తున్నారు. ఆఖరికి తన తల్లి మరణించిన రోజు కూడా ఆయన అంత్యక్రియలకు హాజరై ఆ వెంటనే తన దైనందిన కార్యక్రమాలలో నిమగ్నం అయ్యారు. అనేక ఇతర కారణాలు : మరి ఇంతలా దేశంలో అనేక మంది ముఖ్యమంత్రులు ప్రధాని కూడా కష్టపడుతూంటే ప్రగతి పరుగులు తీయాలి కదా అన్న ప్రశ్న కచ్చితంగా వస్తుంది. మరి మార్పు వస్తోందా అన్నది మరో ప్రశ్న. అయితే అనూహ్యమైన మార్పు అయితే రాలేదు కానీ ఈ విధమైన పనితీరుతో జవాబుదారీ తనాన్ని వ్యవస్థలలో తేవచ్చు అని మేధావులు అంటున్నారు. అలాగే పనితీరుతో ప్రగతి సాధ్యమేనా అంటే అది కూడా ఆశించిన స్థాయిలో కాదని అంటున్నారు. ప్రగతి పరుగులు పెట్టాలీ అంటే అనేక ఇతర కారణాలు కూడా కలసి రావాలని అంటున్నారు.

# ప్రపంచం చూపు రాష్ట్రం వైపు!



అమరావతి : దేశంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించిన రాష్ట్రాల్లో ఏపీ కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని మంత్రి లోకేశ్ ప్రకటించారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా ఈ అంశాన్ని వెల్లడించారు. "విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం పారిశ్రామిక శక్తిగా అత్యంత వేగంగా ఎదగడం గర్వకారణం. స్పష్టమైన విజన్, పారదర్శక పాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రాష్ట్ర ప్రగతికి మూల స్తంభాలు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది." అని లోకేశ్ పేర్కొన్నారు.

## కోల్‌కతా హోటల్‌లో అగ్ని ప్రమాదం.. 9 మంది బంగ్లాదేశీయుల దుర్మరణం




కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

## వెలిగొండ నిర్వాసితులకు నేడు రూ.200 కోట్ల పరిహారం



అమరావతి, : వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల్లో 1600 మందికి రూ.200 కోట్ల పరిహారం అందనుంది. బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి చెక్కులు అందజేయనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ పునరావాసం కింద రూ.900 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం ఒకదఫా రూ.300 కోట్లు చెల్లించింది. మిగతా రూ.600 కోట్లతో రూ.200 కోట్లను బుధవారం కొందరికి చెల్లిసారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందే నిర్వాసితులందరికీ మొత్తం పరిహారం చెల్లిస్తామని నిర్వాసితులకు ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించాలని నిర్ణయించిన నేపథ్యంలో వారం రోజుల్లోనే మిగిలిన రూ.400 కోట్లను నిర్వాసితులకు చెల్లించాలని ఆర్థిక శాఖను ఆయన ఆదేశించారు. మూడు దశాబ్దాల కల నెరవేరబోతోందని ప్రకాశం, మార్కాపురం జిల్లాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండగా.. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందే పరిహారం చేతికి చేరనుందని నిర్వాసితులు హర్షిస్తున్నారు.

## కశ్మీర్‌లోకి 10 వేల మంది ఉగ్రవాదులు: పాక్ మతబోధకుడు




పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ మతబోధకుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్‌నగర్‌లో ఆగస్టు 14న జరిగిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన నసీర్ మాద్నీ కశ్మీర్ గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఉగ్రసంస్థ ఎల్ఈటీ చీఫ్ హాఫీజ్ సయిద్ కశ్మీర్‌లోకి 10 వేల మంది ఉగ్రవాదులను పంపించినట్టు చెప్పాడు. దీంతో, కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. హాఫీజ్ సయిద్ సారథ్యంలోని లష్కరే తొయిబా భారత్‌లో అనేక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి హాఫీజ్‌పై పలు కేసులు నమోదయ్యాయి. 26/11 దాడుల్లో మంది పాక్ ఉగ్రవాదులు సముద్రమార్గంలో ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజుల పాటు మారణ హోమం సృష్టించారు. ఈ ఉగ్రవాద దాడిలో 166 మంది మరణించగా 300 మంది గాయపడ్డారు. ఇక గతేడాది పహల్గాం దాడిలో 26 మంది సాధారణ పౌరులు కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి జమ్మూలోని కోర్టు హాఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి, అమెరికా కూడా ఎల్ఈటీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి.

## పుస్తక రూపంలో సోనియా ఆత్మకథ




న్యూఢిల్లీ, : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ తన ఆత్మకథ(జీవిత చరిత్ర)ను పుస్తక రూపంలో పాఠకుల ముందుకు తీసుకొస్తున్నారు. 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో ఈ పుస్తకం నవంబర్ 10న విడుదల కానున్నట్టు అంతర్జాతీయ ప్రచురణ సంస్థ ఆల్ఫ్రెడ్ ఏ.నాఫ్ (పెంగ్విన్ ర్యాండమ్ హౌస్) ప్రకటించింది. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవిత భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగానే సోనియాగాంధీ చాలా మందికి తెలుసు. చదువుకునే రోజుల్లో రాజీవ్‌తో ప్రేమాణం, పెళ్లి, భారత్‌కు రావడం, ఇలా తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలను ఈ పుస్తకం రూపంలో సోనియా పంచుకోబోతున్నారు. రాజీవ్‌తో ప్రేమ, పెళ్లి, భారత్‌కు రావడం వంటి విశేషాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. 1984లో తన అత్త, ప్రధాని ఇందిర హత్య.. ఆ తర్వాత ఏడేళ్లకే (1991లో) తన భర్త రాజీవ్‌గాంధీ హత్య తదితర తీవ్ర విషాదాలు తన జీవితాన్ని ఎలా మార్చాయో సోనియా వివరించారు.

## కూలిన బంగారం గని.. 30 మంది దుర్మరణం




సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశంలో మంగళవారం ఓ బంగారం గని కూలిపోవడంతో 30 మంది కార్మికులు దుర్మరణం చెందారు. ఇప్పటికీ గనిలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సహాయక సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. నానా మామ్‌బేరు ప్రిఫెక్చర్‌లోని అబ్బా ప్రాంతంలో మంగళవారం ఉదయం గని ఒక్కసారిగా కుప్పకూలిందని గని కార్మికుడు ఒకరు తెలిపారు. ఇప్పటివరకూ 30 మంది మృతదేహాలను వెలికి తీశామని స్థానిక డిప్యూటీ మేయర్ తెలిపారు. క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని చెప్పారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, అక్కడి యువత చిన్న చిన్న సాధనాలతో ఈ గనులను తవ్వుతుంటారు. వీటిని ఆర్టిసనల్ మైన్స్ అని పిలుస్తుంటారు. భారీ యంత్రాలు, రక్షణ వ్యవస్థలు లేకపోవడంతో ఈ గనుల్లో పనిచేసే వారికి నిత్యం ప్రాణాపాయం పొంచి ఉంటుంది. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ లోని ఆర్టిసనల్ మైన్స్ తరచూ కూలిపోతుంటాయని కూడా అక్కడి మీడియా చెబుతోంది. ఇక తాజా ఘటనలో బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

## జనసేనలోకి రాయలసీమ కీలక నేత.. వైసీపీకి షాక్!



రాయలసీమలో వైసీపీకి షాక్ ఇచ్చేలా జనసేన పావులు కదుపుతోందని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తరణపై ఫోకస్ చేసిన జనసేన ప్రధానంగా రాయలసీమలో పట్టున్న నేతలను పార్టీలో చేర్చుకునేలా అడుగులు వేస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇందులో భాగంగా విపక్షం వైసీపీలోని ప్రముఖ నేతలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబానికి ప్రధాన అనుచరులుగా పేరున్న నేతలతోనూ జనసేన సంప్రదింపులు జరుపుతోందని అంటున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు అనంతపురం మాజీ ఎమ్మెల్యే బి.గురునాథరెడ్డి జనసేనలో చేరేందుకు ఆసక్తిగా ఉన్నారని పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఐటీ శాఖ 'హార్ట్ బీట్' పెంచేస్తోంది జాగ్రత్త! వైసీపీలో కీలక నేతగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి జనసేనలో చేరాలని తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అత్యంత సన్నిహితుల్లో గురునాథరెడ్డి ప్రముఖుడిగా చెబుతున్నారు. 2009లో అనంతపురం ఎమ్మెల్యేగా గెలిచిన గురునాథరెడ్డి 2012లో (తరువాయి 2వ పేజీలో)

RNI AP BIL/14873/2024
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్



# జనసేనలోకి రాయలసీమ కీలక నేత.. వైసీపీకి షాక్!

(1వ పేజీ తరువాయి) జగన్ రెడ్డి కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు గుర్తు చేస్తున్నారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గుర్నాథరెడ్డి గెలుపొందారు. 2014లో ఓటమి చెందిన ఆయన, 2019లో టికెట్ దక్కించుకోలేకపోయారు. ఇక అప్పటి నుంచి జగన్మోహరెడ్డితో దూరంగా ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. 2019 నుంచి వైసీపీలో నిర్లక్ష్యానికి గురైన గురనాథరెడ్డి పార్టీ అధికారంలో ఉందన్న ఏకైక ఆలోచనతో ఆ ఐదేళ్లు సైలెంటుగా ఉండిపోయినట్లు చెబుతున్నారు. 2024లో వైసీపీ ఓటమి పాలైన నుంచి రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన అనేక ప్రత్యామ్నాలు చూసినట్లు చెబుతున్నారు. అయితే 2014లో ఓటమి తర్వాత టీడీపీలో చేరిన ఆయన అక్కడ ఇమడలేకపోయారని చెబుతున్నారు. ఈ కారణంగా జనసేనలో చేరాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఇక జనసేనలో కీలకంగా వ్యవహరిస్తున్న మాజీ మంత్రి బాలినేనితో సంప్రదించి ఆ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ చేసుకున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 25న ఆయన జనసేనాని పవన్ సమక్షంలో గాజు గ్లాసును అందుకోనున్నట్లు టాక్ వినిపిస్తోంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి జనసేన తీర్థం పుచ్చుకునేందుకు సిద్దం కావడం హాట్ టాపిక్ అవుతోంది. ఆయన చేరిక తర్వాత రాయలసీమ నుంచి మరింత భారీగా వలసలు ఉండొచ్చని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే జనసేనలో చేరుతున్న గురునాథరెడ్డికి స్థానిక ఎన్నికలల్లో ఏదైనా పదవి ఇచ్చే అవకాశం ఉందా? లేక 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచి ఆయనను సిద్ధం చేయాలనే ఆలోచనతో పార్టీలోకి తీసుకుంటున్నారా? అన్నది తెలియాల్సివుందని అంటున్నారు. ఏదిఏమైనా రాయలసీమ నుంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సన్నిహితుడు జనసేనలో చేరేందుకు సిద్ధమవడం గమనిస్తే వైసీపీని నైతికంగా దెబ్బతీయడానికి జనసేన వేగంగా అడుగులు వేస్తున్నట్లుగా భావించాల్సివుందని అంటున్నారు.

# డ్రైన్ వాటర్ ను ఊర కాలువలో కలపండి

## అసంపూర్తిగా వదిలి వేసిన డ్రైన్ నిర్మాణం



గోకవరం ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : మండల కేంద్రమైన గోకవరం గ్రామంలో మురళి నగర్ మురళి నగర్ ( కొ ట్విన్స్ హాస్పిటల్ వెనుక) సత్యనారాయణమూర్తి గారి ఇంటి నుండి ఊరకాల వరకు డ్ర న్ వేశారు డ్రైన్ న్ లోని నీరు బయటకు పోవడానికి దా రీ ఇవ్వలేదుడ్రైన్ వాటర్ పైకి వచ్చి సమీపంలో గల ఇళ్లలోకి సమీపంలో గల ఇళ్లలోకి వెళ్లిపోతున్నాయడ్రై న్ వాటర్ ను సమీపంలో గల ఊ రకాలవ లో కలిపినట్లయితే షమీపోలో గల ప్రజలకు విముక్తి లభిస్తుందని పలువురు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# సిరి సంపదలను ప్రసాదించే వరలక్ష్మీ వ్రతం





### విశ్వహిందూ పరిషత్తు రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు

గోకవరం ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : శ్రావణమాసంలో శ్రీ మహాలక్ష్మిని పూజిస్తే లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొంది సిరిసంపదలతో వర్ధిల్లుతారని శాస్త్రాలు చెబుతున్నాయి అని ,శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం లక్ష్మీదేవిని పూజిస్తే ఐశ్వర్యానికి అది దేవత అయినటువంటి శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుందని ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసము అని విశ్వహిందూ పరిషత్తు రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు అన్నారు. లక్ష్మీ క్షీరసముద్ర రాజతనయాం శ్రీరంగధామేశ్వరీం దాసీ భూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం అని శ్రీ మహాలక్ష్మి దేవిని అభివర్ణించారు అంటే లక్ష్మీదేవి పాలసముద్రం నుండి ఆవిర్భవించింది అని శ్రీరంగదామములో నివసిస్తుందని సమస్త దేవతా వనితలు కూడా ఆమెను ఆరాధిస్తారని లోకాలన్నిటికీ వెలుగునిచ్చే దీపము వంటి తల్లి లక్ష్మీదేవి అని అర్థము అని ఆమె ఆవిర్భవించిన పాలసముద్రము ఎంత స్వచ్ఛంగా ఉంటుందో అటువంటి స్వచ్ఛత ఉన్న ప్రదేశంలో స్వచ్ఛమైన మనసున్న మనుషుల నివాస గృహాలలో ఆమె నివసిస్తుందని అనుగ్రహిస్తుందని ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుందని ఆది విష్ణు తెలిపారు

# కాకినాడ పచ్చదనానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి : కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పాత ఎస్పీ కార్యాలయం నుంచి నార్మల్ స్కూల్ జంక్షన్ వరకు రహదారి డివైడర్లలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. దాతలు నరేష్ వైట్ల, వీరమణి దంపతులు తమ సొంత ఖర్చుతో అందించిన మొక్కలతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను పెంచడంతో పాటు రోడ్లు, డివైడర్లు, ఖాళీ ప్రదేశాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో సిమెంట్ చప్టాలు వేసుకోకుండా మట్టిని, చెట్లను కాపాడుకుంటేనే నగరం ఆహ్లాదకరంగా మారుతుందన్నారు. సొంత ఖర్చుతో మొక్కలను అందించిన నరేష్ వైట్ల దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దాతలు నరేష్ వైట్ల, వీరమణి దంపతులు మాట్లాడుతూ తమ సొంత నగరమైన కాకినాడ అభివృద్ధిలో భాగంగా “గ్రీన్ కాకినాడ – క్లీన్ కాకినాడ” లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.?కార్పొరేషన్ గ్రీన్ అంబాసిడర్ వేణు మాట్లాడుతూ నాటిన మొక్కలకు హార్టికల్చర్ సిబ్బంది నీటిని అందిస్తారని, ప్రజలు వాటిని ధ్వంసం కాకుండా కాపాడాలని సూచించారు. రోడ్లపై పశువులను వదిలివేయకుండా యజమానులు బాధ్యత వహించాలని, ఉష్ణోగ్రతలు తగ్గించి చల్లని వాతావరణం ఏర్పడాలంటే చెట్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, హార్టికల్చర్ ఏడీ శ్రీనివాసరావు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల ఆక్రమణలను సహించేది లేదు: కమిషనర్ సత్యనారాయణ

కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : నగరంలో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నాలుగో డివిజన్‌లోని ఎండోమెంట్ కాలనీ, 100 బిల్డింగ్స్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను పరిశీలించారు. 100 బిల్డింగ్స్‌లో రోడ్డును ఆక్రమిస్తూ నిర్మాణం చేపడుతున్న విషయాన్ని గుర్తించిన కమిషనర్, వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి అక్రమ నిర్మాణాన్ని తొలగించడంతో పాటు నిబంధనల మేరకు జరిమానా విధించాలని ఆదేశించారు. అలాగే కోకిలా సెంటర్ నుంచి 100 బిల్డింగ్స్ మీదుగా ప్రవహించే డ్రైనేజీ సమస్యను పరిశీలించి, ఎత్తుపల్లాల కారణంగా నిలిచిపోతున్న మురుగునీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రాంతంలో ఇబ్బందికరంగా ఉన్న చెట్టును విద్యుత్ శాఖతో సమన్వయంతో తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, ఇంటింటి చెత్త సేకరణ తదితర అంశాలను కూడా పరిశీలించారు. కోకిలా సెంటర్ నుంచి రైల్వే బ్రిడ్జి వైపు రహదారిలో డీసిల్టేషన్ పనులపై స్థానికులు చేసిన విజ్ఞప్తిపై ఇంజనీరింగ్ ఎస్ఈతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డీఈలు లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, ప్రవీణ్ చంద్ర, రత్నమాల, శానిటేషన్ సూపర్‌వైజర్ నాయుడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా విద్యార్థులపై వేదింపులు ఆపాలని నిరాహార దీక్ష



కాకినాడ సిటీ ఆగస్ట్ 19 జి ఎస్ బి వార్త : దేశవ్యాప్తంగా విద్యార్థులపై కక్ష సాధింపు వేదింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్షలను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పి వీరబాబు, ఎపిఆర్పిఎ జిల్లా కార్యదర్శి యుఎస్ఎన్ రెడ్డి, యుటీఎఫ్ సీనియర్ నాయకులు జోగా అప్పారావు, కె సత్తిరాజు, సిఐటియు నగర కన్వీనర్ ఎమ్ రమణ, కోకన్వీనర్ ఎమ్ రమణ, ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సిహెచ్ లోవరాజు, ఎమ్ గంగాసూరిబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా జరిగిన ఆందోళన లో పాల్గొంటే వారు మీద వేదింపులకు కేంద్ర ప్రభుత్వం వేదింపులు చేయడం దుర్మార్గం అన్నారు. విద్యారంగంలో మార్పులు తీసుకురావాలని అడిగితే వేదింపులు చేయడం కేంద్రం ప్రభుత్వం దుర్మార్గం వైఖరి నశించాలని డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఆందోళనలపై నిర్భంధం విధిస్తుందని, నిరాహార దీక్షలు చేస్తున్న అని పోలీస్ అనుమతి అడిగితే టెంట్ లేకుండా చేసుకోవాలి అని అనడం దుర్మార్గమన్నారు. పరీక్షలు నిర్వహణ చేయడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూా) విఫలం అయిందని గత 12 సంవత్సరాల పాటు సుమారు 150కి పైగా పేపర్లు లీకేజీలు జరిగాయని, పరీక్షలు నిర్వహణ చేయడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విఫలం అయింది అని కావున తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కార్పోరేటీకరణ, కాషాయికరణ,కేంద్రీకరణ చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకు వచ్చిందని కావున తక్షణమే టీజూాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కారణంగా చనిపోయిన విద్యార్థులకు నష్టం పరిహారం తక్షణమే అందించాలని డిమాండ్. మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా, నగర నాయకులు సాయిత్, వాసు, సిద్దు, చిన్ని, గమినివేలు, మణికంఠ, రమేష్, రవి, తేజశ్రీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ దీక్షలకు ఎస్ఎఫ్ఐ మాజీ కాకినాడ జిల్లా కార్యదర్శి పి వీరబాబు, కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శేషబాబ్జి, రాజకుమార్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం రాజశేఖర్ తదితరులు దీక్షలకు మద్దతు తెలియజేశారు.

# ఆ గ్రామాలను కార్పొరేషన్లో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలి




కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ మండలం తూరంగి, ఇంద్రపాలెం,చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట గ్రామాలను కాకినాడ కార్పొరేషన్లో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలని కాకినాడ రూరల్ సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు(నానాజీ) విలీనం చేసేందుకు తనకు ఎటువంటి అభ్యంతరం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడ రూరల్ మండల కమిటీ స్థానిక సుందరయ్య భవన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. సీపీఎం రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విలీన ఆరు గ్రామాలకు, 2022 నుండి నాలుగు సంవత్సరాలుగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించక రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన పాలక సంస్థలు లేకపోవడం విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన టీడీపీ, వైసీపీ కూటమి ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాయని విమర్శించారు. 73, 74 రాజ్యాంగ స్ఫూర్తిని ఈ ప్రభుత్వాలు ఉల్లంఘించాయనీ ప్రతి ఐదు సంవత్సరాలకు తప్పకుండా ఎన్నికలు నిర్వహించే ఎలక్షన్ కమిషన్ కూడా స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేసిందనీ ఫలితంగా ఈ గ్రామాల్లో ప్రజా పాలన లేక అభివృద్ధి పనులు లేవని,కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదనీ మరో ప్రక్క భూ మాఫియాలు ఈ ప్రాంతాలను ఆదాయలు వచ్చే వనరులుగా మలుచుకున్నారనీ దుయ్యబట్టారు. దీంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదనీ, ఈ గ్రామాల్లో మంచినీటి సమస్య, డంపింగ్ యార్డ్ సమస్య, కాలువలు రోడ్లు లేక అనేక సమస్యలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారన్నారు. రియల్టర్లు, పారిశ్రామికాధిపతులు, రాజకీయ నాయకులు ఈ గ్రామాలను ఆదాయాలు ఇచ్చే బంగారు బాతుల్లా ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ ఆరు గ్రామాలను కాకినాడ కార్పొరేషన్లో విలీనం చేస్తూ నేడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం చేసి ప్రకటించాలని సిపిఎం కాకినాడ రూరల్ కమిటీ చేస్తున్నట్లు చెప్పారు. 4 ఏళ్లుగా ఎన్నికలు లేక 40 కోట్ల ఆర్థిక సంఘం నిధులు రాలేదని, 2017కి ముందు 7 ఏళ్లుగా ఎన్నికలు జరగక 70 కోట్ల నిధులు నష్ట పోయిందన్నారు. తక్షణం విలీనం ప్రక్రియ పూర్తి చేసి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే నానాజీ చొరవ చూపి ప్రభుత్వానికి లేఖ ఇచ్చి తన ఎన్నికల వాగ్దానం వేరవేర్చాలని హితవుపలికారు. నగరీకరణలో భాగంగా గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 37 గ్రామాలను విలీనం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసారనీ అది నేటికీ తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట ఆరు గ్రామాలకు పరిమితమయ్యిందని, గవర్నర్ ఆర్డినెన్స్ వచ్చినందున పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి అవకాశం లేని పరిస్థితిలో విలీనం ఒక్కటే మార్గమని సిపిఎం సీనియర్ నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ అన్నారు. సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ 2024 నవంబర్ నెలలో గ్రామాల విలీనం – కార్పొరేషన్ ఎన్నికలు సమస్యపై సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు నిరవధిక నిరాహార దీక్ష చేసిన సందర్భంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ జోక్యంతో నాటి కలెక్టర్ షాన్ మోహన్ దీక్షా శిబిరానికి వచ్చి న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం పరిష్కరిస్తుందని వ్రాత పూర్వక లేఖ ఇచ్చి దీక్షను విరమింప చేశారన్నారు. నాడు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలనీ కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు చిట్టూరి విజయ్ కుమార్, జుత్తుగ శ్రీనివాసరావు, టి రాజా, వాసంశెట్టి చంద్రరావు, జె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# “లవ్ జిహాద్” వేధింపులతో ఇంజనీర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం

### బీజేపీ నేత పెద్దిరెడ్డి రవికిరణ్ దిగ్భ్రాంతి




కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : పిఠాపురం పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తిల్లపూడి నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాకినాడ నగరవాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నూకరాజు, ఆయన భార్య, కుమార్తె సౌజన్య, మనవడు కార్తికేయ రెడ్డి ఆదివారం రాత్రి రాజమండ్రి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేశారు. పదేళ్ల బాలుడు కార్తికేయ రెడ్డి ఈత రావడంతో ప్రాణాలతో బయటపడినప్పటికీ, కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి అనాథగా మిగలడం అత్యంత బాధాకరమని రవికిరణ్ పేర్కొన్నారు. సౌజన్య రాసిన సూసైడ్ నోట్‌లో పలు దిగ్భ్రాంతికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. కాకినాడలో రైఫిల్ శిక్షకుడిగా పనిచేస్తున్న షేక్ సాదిక్ ఖాన్ గత కొంతకాలంగా తమ కుటుంబాన్ని తీవ్రంగా వేధిస్తున్నాడని, తన భర్త మరణానికి కూడా అతడే కారణమని అందులో పేర్కొన్నారు. మతం మారాలని బలవంతం చేస్తూ, కుటుంబ ఆస్తులను, బ్యాంకు ఖాతాలను తన ఆధీనంలోకి తీసుకుని అనుక్షణం వేధింపులకు గురిచేయడం వల్లే గత్యంతరం లేక కుటుంబమంతా ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లేఖలో స్పష్టం చేశారు. మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కనిపించే “లవ్ జిహాద్” తరహా ఘటనలు ఇప్పుడు కాకినాడలోనూ వెలుగుచూడటం తీవ్ర ఆందోళనకరమని రవికిరణ్ అన్నారు. పోలీసులు వెంటనే నిందితుడు సాదిక్ ఖాన్‌ను అరెస్ట్ చేసి, పకడ్బందీగా విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని, బాధితులకు న్యాయం జరిగేలా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ప్రజలు భయాందోళనలకు గురై ప్రాణాలు తీసుకోవద్దని, పోలీసులను లేదా సన్నిహితులను ఆశ్రయించి సమస్యలను పరిష్కరించుకోవాలని రవికిరణ్ విజ్ఞప్తి చేశారు.

# గోదావరి కాలువ పూడికతీత, గట్ల బలోపేతం పనుల పరిశీలన



సామర్లకోట, ఆగస్టు 19, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గం పరిధిలో సామర్లకోట పట్టణం లోని ఐదు తూముల సెంటర్ వద్ద గోదావరి కాలువలో పూడికతీత, గట్ల బలోపేతం పనులను ఇరిగేషన్ ఉన్నత అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొని పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోదావరి జలాల ప్రవాహన్ని అధికారులు పరిశీలించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మకాయల కిరణ్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై కాకినాడ పోలీసుల అవగాహన సదస్సు



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు కాకినాడ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ పర్యవేక్షణలో సినిమా హాల్ రోడ్డులోని రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ఈ సదస్సు జరిగింది.?ఈ సందర్భంగా ట్రాఫిక్–1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత, చట్టాలపై పలు సూచనలు చేశారు: రెడ్ లైట్ పడినప్పుడు మాత్రమే జీబ్రా లైన్లపై రోడ్డు దాటాలని, ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రయాణ భద్రత: ఆటోలలో నిర్దేశిత పరిమితికి మించి (విద్యార్థులు 6o1, పెద్దలు 3o1) ఎక్కరాదని, ఫుట్‌బోర్డ్ ప్రయాణాలు ప్రాణాంతకమని స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ చేయడం నేరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, మొబైల్ వాడకం ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ‘గుడ్ సమారిటన్’ కింద కలెక్టర్ ద్వారా ?25,000 నగదు ప్రోత్సాహకం అందుతుందని వెల్లడించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈవ్–టీజింగ్, సైబర్ నేరాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో 112, 1930, 1972 నంబర్లను సంప్రదించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ పోర్టును జాతీయ రహదారి 216 తో అనుసంధానం..

### నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణానికి కసరత్తు..



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్పలంక వద్ద ఉన్న జాతీయరహదారి వరకుసుమారు5కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారి ని నిర్మించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు... కాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి సంఖ్య 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించేందుకు బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన.. భాగస్వామ్య శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ అధికారి బి. కృష్ణమూర్తి..ఈకాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించే ప్రాజెక్టు కు సంబంధించి గత జూలై నెల లో గౌరవ ప్రజాప్రతినిధుల తో నిర్వహించిన మొదటి సమావేశంలో సూచించిన సూచనలు,ఇందుకు అను గుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాల సమగ్ర నివేదికపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్పలంక వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారిని నిర్మించడంజరుగుతుందన్నారు.ప్రస్తుతం పోర్టు నుండి వచ్చే సరుకు రవాణా వాహనాలు కాకినాడ నగరం గుండా సుమారు 27 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని,దీనివల్ల సమయం,రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. కొత్తగా నిర్మించనున్న ఈ ఐదు కిలోమీటర్ల రహదారి వల్ల రవాణా దూరం 22 కిలోమీటర్లు తగ్గడమే కాకుండా,ప్రయాణ సమయం 30 నుండి 40 నిమిషాల వరకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు,రహదారి భద్రత మెరుగుపడటం,ఇంధన ఆదా,పర్యావరణకాలుష్యం తగ్గడం,స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రహదారి మార్గనిర్ణయం, భూసేకరణ వంటి అంశాల లో పర్యావరణ, చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగాపాటించాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ పోర్టు, రైల్వే, అటవీ, మత్స్యశాఖ అధికారులు సూచించిన సూచనలను.. ఎన్.హెచ్.ఏఐ అధికారులు సిద్ధం చేసిన అలైన్మెంట్ తో మరోక దఫా సరిచూసు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. సంబంధితశాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పే నాయక్ ఇతర భాగస్వామ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీలో రామ సత్య బాలాజీకి అవార్డ్



**రాజమహేంద్రవరం, ఆగస్టు 19 :** ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ వారు ఆగస్టు19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మక నేషనల్ ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రికి చెందిన ఫైన్ ఆర్ట్ మీడియా అధినేత బొమ్మల రామ సత్య బాలాజీకి వరల్డ్ ఫోటోగ్రఫి డే సందర్భంగా నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ పోటీలలో పాల్గొన్నారు. మోనోక్రోమ్ విభాగంలో ముసిని బాబురావు మెమోరియల్ అవార్డు ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ జి.సుధాకర్ రెడ్డి ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ది ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు

**300 మంది దివ్యాంగులకు ప్రత్యేక బహుమతులు పంపిణీ -- 1500 మందికి అన్నదానం**

**రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మందికి పైగా దివ్యాంగులు, పేదలకు సేవా కార్యక్రమాలు**



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు, వృథా ఖర్చులకు పరిమితం చేయకుండా, పేదలు, దివ్యాంగులు, ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సానా సతీష్ బాబు ఇచ్చిన పిలుపు మేరకు ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడలోని కొప్పవరంలో గల ఎంపీ కార్యాలయంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది దివ్యాంగులకు ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు. అదేవిధంగా సుమారు 1500 మందికి అన్నదానం నిర్వహించి భోజనాలు అందించారు.ఎంపీ సానా సతీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేవలం కాకినాడకే పరిమితం కాకుండా కాకినాడ, ఏలూరు, కోనసీమ, రాజమహేంద్రవరం, కడప జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, నిత్యావసర వస్తువుల పంపిణీ, దివ్యాంగులకు సహాయ కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మందికి పైగా దివ్యాంగులు, పేదలు, నిరుపేద కుటుంబాలకు వివిధ రూపాల్లో సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాలను సామాజిక సేవకు వేదికగా మార్చి, సమాజంలోని అవసరమైన వర్గాలకు చేయూతనివ్వాలన్నదే ఎంపీ సానా సతీష్ బాబు ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్న ఎంపీ సానా సతీష్ బాబు గారి పిలుపు మేరకు. ముఖ్యంగా దివ్యాంగులు, పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన వస్తువులు అందించడం, అన్నదానం చేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారికి తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించగలిగామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో అరగేళ్ల శ్రీనివాసరావు (బున్నీ), మాజీ సభ్యులు తోట నవీన్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, న్యూటన్ ఆనంద్, ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జ్ మేక లక్ష్మణ్, ముమ్మడి వెంకటేశ్వర్లు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు అంకమ్మరెడ్డి రామనాయుడు, బొబ్బిలి గోవింద్, కామడి దశరథ్, దేవ్ వెంకన్న, చీకట్ల వెంకటేష్, కోడి సీతారాం, రాయుడు దుర్గా, పాలిక సతీష్, పోలిశెట్టి తాతీలు, కృష్ణమూర్తి, బోడి వెంకట్, గింజాల శ్రీనివాసరావు, పలివెళ్ల సతీష్, జార్జ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, పేదలు పాల్గొన్నారు.

# గోపాలపురం ఇటికాయలపల్లి గ్రామాల మధ్యబండరాళ్ల పుంతను సరి చేయండి

**అధికారులకు గ్రామస్తుల విన్నపం**



గోకవరం మండలం గోపాలపురం ఇటికాయలపల్లి మధ్యన గల బండరాళ్ల పుంత 1995 సంవత్సరంలో రెండు గ్రామాలకు కలిపి అక్కడ ఉన్నటువంటి పెద్ద పెద్ద బండ రాళ్ళను భూమిలోకి పాతి పెట్టి గ్రామాల మధ్య మార్గాన్ని ఆనాటి సర్పంచ్ గుల్లా ఏడుకొండలు నిర్మించడం జరిగినది.ఆ బండ రాళ్ళను రోడ్డుగా మార్చడం అయినది. రోడ్డును పూర్తిగా నిర్మించి రెండు గ్రామాల మధ్య రహదారిని పునరుద్దించడం జరిగినది శ్రీ.దానికి ఇటీవల నిర్మించిన సిసి రోడ్డునకు ఇరువైపులా ఏ విధమైన గ్రావలు పూర్తి చేయకుండా బిల్లులు తీసుకుని ఆ సిసి రోడ్డును అసంపూర్తిగా మార్చడమైనది. దారిన పోయే వాహనదారులు అసౌకర్యానికి గురవుతూ రోడ్డుకి పక్కన వేసినటువంటి కంకర గుట్టలు సదరకుండా ఉంచినందున ఆ కంకర మట్టి సిసి రోడ్డు పైకి వచ్చి బురదగా మారుతూ ఉన్నది ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన లేదు సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మించిన కాంట్రాక్టుకు వెంటనే నోటీసులు ఇచ్చి ఆ రోడ్డును పూర్తి చేసి అసౌకర్యం లేకుండా చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.అదే విధంగా గోకవరం తంటికొండ మధ్య ఎమ్ రోడ్ నిర్మించి మధ్య నాలుగు చోట్ల తూరలు వేయడానికి గాడులు పెట్టీ రెండుసంవత్సరాలైన వాటిని పట్టించుకోవడం లేదు.తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ఇబ్బంది పడుతున్న ప్రజల బాధలు సంబంధిత అధికారులు ఇప్పటికైనా పట్టించుకోవాలని గుల్లా ఏడుకొండలు.ఎక్స్ జెడ్పిటిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి.

# ఆల్ ఇండియా పోస్టల్ -ఆర్ ఎం ఎస్ పెన్షనర్స్ సమస్యలపై ధర్నా



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : కేంద్ర నాయకత్వం ఎన్ సి సి పి ఏ. ఇన్ ఛార్జీ జనరల్ సెక్రెటరీ కె జయరాజ్ మరియు శివ గోపాల్ మిశ్రా పిలుపు ననుసరించి బుధవారం కాకినాడ ప్రధాని తపాలా కార్యాలయం వద్ద కాల్ అటెండ్స్ డే సందర్భంగా తమ డిమాండ్స్ సాధనకై డి మానిస్ట్రేషన్ చేసినారు ముఖ్యంగా 1ఎన్పీఎస్ యుపిఎస్ పెన్షన్ రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని 2పెన్షన్ వ్యాలిడేషన్ బిల్ రద్దు చేయాలని 3ఎనిమిదో వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ సవరించాలని,తదితరులు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను పోస్టల్ సూపరిండెంట్ కే.కృష్ణకు అసోసియేషన్ నాయకులు సమర్పించినారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియపోస్టల్ ఉఆర్ ఎం ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకత్వం వహించారు. అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ జీవీ.లక్ష్మీనారాయణ వైస్ ప్రెసిడెంట్ డి. మాణిక్యాల రావు డివిజనల్ కార్యదర్శి మరియు ఫార్మ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు,నాయకులు,డివి సుశీల,ఎన్.త్రినాధరావు. నరసింహారావు, వై.కామేశ్వరరావు,వై. రామ్మోహన్రావు,వై. నాగేశ్వరరావు,మునేశ్వరరావు. టీ పద్మనాభం,వి.ఏ. మార్క్, లంకా రామకృష్ణ ఏం.రాంబాబు,కేంద్ర ప్రభుత్వ పెన్సనర్స్ సంఘం జనరల్ కార్యదర్శి ఎస్వియస్ఎన్ సాయిరాం,ఏపీయూ గ్రూప్ సి సంఘ నాయకులు సాగర్ మరియు సంఘ సభ్యులు పెన్షనర్స్ సంఘానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాదరణకు విరాళం

ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 19 : తాడేపల్లిగూడెం వాస్తవ్యులు కందుల వీర వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ?100116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.



# ఘనంగా 187 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



అమలాపురం ఆగస్టు 19( జి ఎస్ బి వార్త): కోనసీమ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, కెమెరా సృష్టికర్త లూయిస్ దాగురె జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్ అందరూ ఫోటోగ్రఫీ డేని జరుపుకుంటూ ఉంటారు ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్లో జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ గౌరవ సలహాదారు, జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీ పాల్గొన్నారు తాతాజీ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దే సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు అంతేకాకుండా ప్రతి ఫోటోగ్రాఫర్ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకంలో చేరినట్లయితే, ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే మీ కుటుంబానికి ఆ పథకం మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు అనంతరం హరి మనోవికాస్ కేంద్రం, లూయిస్ అందుల పాఠశాల, మదర్ తెరిసా వృద్ధాశ్రమం వారికి యూనియన్ సభ్యుల ద్వారా వారికి నగదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫి యూనియన్ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

# గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ గా అజయ్ బాబు



గోకవరం ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : గోకవరం ఆర్టీసీ డిపోకు నూతన డిపో మేనేజర్ గా అజయ్ బాబు నియమితులయ్యారు ఈయన రాజమండ్రి నుండి బదిలీపైఇక్క డకు రావడం జరిగింది గతంలో డిఎంగా పనిచేసిన సుచరిత మార్గరెట్ గుంటూరు జిల్లా మార్టేరుకు బదిలీ అయ్యారు

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యం టీడీపీతోనే

**మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి**

**స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై హర్షం**

**కాకినాడ రూరల్ 2వ డివిజన్‌లో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.. స్వీట్ల పంపిణీ**



కాకినాడ రూరల్ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : బీసీలకు స్థానిక సంస్థల్లో తిరిగి మెరుగైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోందని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు పేర్కొన్నారు. రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాకినాడ రూరల్ 2వ డివిజన్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో 1986లో 20 శాతం ఉన్న రిజర్వేషన్లను, 1995లో చంద్రబాబు 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కోటాను 24 శాతానికి తగ్గించి వేలాది మంది బీసీలకు రాజకీయ అవకాశాలు దూరం చేసిందని, 50కి పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా కనీస గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుత నిర్ణయంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.13 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా బీసీలకు మళ్లీ రాజకీయ సాధికారత లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు వంటి కీలక బీసీ నాయకులను తప్పుడు కేసులతో వేధించారని ఆరోపించారు. అనంతరం కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ పథకాలపై 2వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ కమిటీ సభ్యులు, క్లస్టర్, బూత్ కన్వీనర్లు, బీసీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నితిన్ నబిన్ ని కలవడం నా జీవితంలో మైలురాయి: షేక్ సర్దార్ హుస్సేన్



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : బీజేపీ జాతీయ నాయకులు నితిన్ నబిన్ గారిని ప్రత్యక్షంగా కలవడం తన జీవితంలో ఎప్పటికీ నిలిచిపోయే ఒక గొప్ప మైలురాయి అని బీజేపీ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ షేక్ సర్దార్ హుస్సేన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన నితిన్ నబిన్ని సర్దార్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ స్వయంగా ఆయనకు పట్టు కండువా కప్పి, ఆత్మీయంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ తన గురువు, ఏపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా గారి నాయకత్వంలో తనకు ఈ అరుదైన అవకాశం దక్కడం ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని తెలిపారు. జాతీయ నాయకత్వం చూపిన ఆత్మీయత పార్టీ పట్ల మరింత అంకితభావంతో పనిచేసేందుకు స్ఫూర్తినిచ్చిందని ఆయన వెల్లడించారు.

# శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల స్వర్ణోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం



అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగస్టు -19 : శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల 50వ వార్షికోత్సవం (స్వర్ణోత్సవం) సందర్భంగా శ్రీ ప్రకాష్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అన్నవరంలో గల శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం ప్రారంభించారు. స్వర్ణోత్సవ వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక యూనిట్ రక్తం అవసరమైన సమయంలో ఒక ప్రాణానికి ఆశాకిరణంగా మారుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడంతో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు, కళాశాల సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. "రక్తదానం చేయండి -ప్రాణాలను కాపాడండి" అనే సందేశంతో కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవాభావాన్ని మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేస్తోందని నిర్వహకులు పేర్కొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు మరియు ఈపీఎస్ పెన్షనర్లు డిమాండ్లు పరిష్కరించాలి



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : దేశ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కే రమణమూర్తి యుఎస్ఎన్ రెడ్డి అధ్యక్షతన కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందర్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాన్ని ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మరియు జెఏసి పూర్వపు చైర్మన్ ఆచంట రామారాయుడు గారు ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ పిఆర్సి కమిషనర్ ని నియమించలేదు ఐదు డిఏలు పెండింగ్లో పెట్టింది 2018 నుంచి పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించబడుటలేదు ఈ సమస్యలన్నిటిని పరిష్కారం కోసం అన్ని పెన్షన్ సంఘాలు ఉద్యోగ సంఘాలు ఒకే వేదిక మీద ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు ఏపీఆర్పిఏ రాష్ట్రంలో అందరు పెన్షనర్ల కోసం చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషు బాబ్జి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు యొక్క సౌకర్యాలు రద్దు చేస్తున్నారు. కానీ మనం ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చట్టసభల్లో మన రాయితీలు సౌకర్యాలు రద్దుచేసి వారికి కావలసిన పెన్షన్ మంజూరు చేసుకున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ సందేశం ఇస్తూ దేశంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనేక రాయితీలతో భూమి నీరు విద్యుత్తు ఉచితంగా ఇస్తున్నారు. వివిధ రకాల రాయితీలు కనిపిస్తున్నారు. కానీ ఉద్యోగులు పెన్షనర్లు కార్మికులకు కనీస వేతనాలు సౌకర్యాలు అమలు జరమంటే ఆర్థికలేమి పేరుతో వాయిదాలు వేస్తూ ఉన్నారు. గడిచిన 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాల సవరణ కమిటీని నియమించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఏపీ ఆర్ పి ఏ పోరాట కార్యక్రమానికి ఏ పి ఆర్ పి ఏ పోరాట కార్యక్రమాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కౌలు రైతు సంఘం నాయకులు ఏం రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం లేదు. కౌలు రైతులకు లోన్లు రాయితీలు ఇచ్చుట లేదు. కౌలు రైతు సంఘంగా పెన్షనర్ల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. రైతు పోరాటాలు కూడా పెషనర్లు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. ఏపీ ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాలుగా ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 డిఏ తో చెల్లించాలని అనేక పోరాట కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. హైయ్యర్ పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి పర్వతం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల గడిచినప్పటికీ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు జరగడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక వహిస్తున్న వీరి డిమాండ్లు న్యాయమైనవి అన్నారు. ఒకపక్క రాష్ట్రంలో అధిక ధరలు ఇంటి హద్దులు విద్య వైద్యం భారంగా మారిందన్నారు. గడిచిన పది సంవత్సరాలుగా ఉద్యోగులకు పెన్షనర్లకు సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కాబట్టి రాష్ట్రంలో అన్ని ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాల పెన్షనర్స్ సంఘాలు ఒకే వేదిక మీదకు వచ్చి సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేయడానికి ముందుకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు మాధవరావు బూరిగ ఆశీర్వాదం, ఆర్టీసీ పెన్షన్ సంఘం నాయకులు బాబ్జి, సిఐటియు నాయకులు పలివేల వీరబాబు, మలకా వెంకటరమణ,మేడిశెట్టి వెంకటరమణ, ఏపీ ఆర్ పి ఏ నాయకులు కర్రి బాబురావు జోగ అప్పారావు వీరన్న డి శ్రీనివాసరావు వీరభద్రరావు రమణ బాబు దాడి పద్మనాభం కె ఆర్ కె పరమహంస ప్రసాదు దేవిడ్ వెంకట్రావు కే విశ్వేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ సౌకర్యాలు పెంచుతాం

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, ఆగస్టు 19:** విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 24వ డివిజన్ మెరకలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏపీ పేపర్ మిల్లు సీఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన తరగతి గదుల మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాది క్రితం పాఠశాల వెనుక గోడ శిథిలావస్థకు చేరడంతో పాటు తరగతి గదుల స్లాబుల నుంచి పెచ్చులు ఊడిపడటం, వాటర్ లీకేజీలు, కిటికీలు, తలుపులు దెబ్బతినడం, గ్రిల్స్‌కు తుప్పు పట్టడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. స్థానిక వార్డు ఇన్‌చార్జి కాశీ సూచనతో పాఠశాల సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పాఠశాలలో అప్పట్లో కేవలం 16 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య 36కు పెరిగిందని చెప్పారు. విద్యార్థుల సంఖ్య మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులు అందించిన ఏపీ పేపర్ మిల్లు యాజమాన్యానికి ఎమ్మెల్యే వాసు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో తాను, అధికారులు, స్థానికులు గుర్తించిన సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు అవసరమైన అదనపు పనులను కూడా చేపట్టామని చెప్పారు. పాఠశాల ఆవరణలో శానిటేషన్ సిబ్బంది మస్టర్ రూమ్ కోసం ఉపయోగించాలనుకున్న ప్రాంతాన్ని విద్యార్థుల అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అక్కడ వంటశాల, విద్యార్థులు భోజనం చేసేందుకు షెడ్డు, ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని చర్చిస్తున్న సమయంలో గ్లాస్ వరల్డ్ అధినేత కమల్ ముందుకు వచ్చి తన సొంత నిధులతో గది, షెడ్డు, ప్లాట్‌ఫామ్ నిర్మించారని చెప్పారు. ఇందుకు కమల్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. గత ఐదారు సంవత్సరాలుగా పాఠశాలలో ఉన్న సమస్యలకు గత ప్రభుత్వం ఎందుకు పరిష్కారం చూపలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. విద్యాసంస్థల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకురావడంలో కూటమి ప్రభుత్వానికి, గత వైసీపీ ప్రభుత్వానికి స్పష్టమైన తేడా ఉందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా విద్యాసంస్థల అభివృద్ధికి సహకరించాలని అందరినీ కోరుతున్నామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషంగా ఉండటం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో పాఠశాలలను ఆధునీకరించామని ప్రచారం చేసిందని, అయితే వాస్తవ పరిస్థితుల్లో పెచ్చులు ఊడిపోతున్న గోడలకు సున్నాలు వేయడం మినహా మౌలిక వసతుల అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని చెప్పినప్పటికీ పాఠశాలల్లో సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 16 నుంచి 36కు పెరగడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు అందించిన ఏపీ పేపర్ మిల్లు యాజమాన్యానికి, స్వచ్ఛందంగా సహకరించిన గ్లాస్ వర్ల్డ్ అధినేత కమల్, ఆయన కుటుంబ సభ్యులకు కూటమి నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# గల్లంతైన మత్స్యకారుల కోసం సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలి



అమలాపురం ఆగస్టు 19 ( జి ఎస్ బి వార్త ) : కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి సముద్రంలోకి వెళ్లి గల్లంతైన 7 మంది మత్స్యకారుల కోసం చేపడుతున్న గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని గౌరవ డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ జి.ఎం. హరీష్ బాలయోగి నేడు కాకినాడలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ అధికారులను కలిసి కోరారు. గల్లంతైన మత్స్యకారులను వీలైనంత త్వరగా గుర్తించి వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఓడలరేవు నుంచి ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన 7 మంది మత్స్యకారుల నుంచి ఆగస్టు 5 తర్వాత వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో అల్లవరం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయగా, ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్, మెరైన్ పోలీసులు, పోలీస్ శాఖ, మత్స్యశాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మత్స్యకారుల ఆచూకీ లభించి, వారు వారి కుటుంబ సభ్యుల వద్దకు చేరుకునే వరకు గాలింపు చర్యలను నిరంతరం కొనసాగించాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీ శ్రీ జి.ఎం. హరీష్ బాలయోగి తెలిపారు.

# రైతులకు ఎల్ నినో పై అవగాహన




అడ్డతీగల,(జిఎస్ బి వార్త)ఆగస్టు19: అడ్డతీగల మండలం డి.కొత్తూరు,వేటమామిడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సిహెచ్.శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,పంటల సాగు,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేయాలని,నీటి వసతి లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలు,అపరాల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వరి సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని,పంట బీమా గడువును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించినట్లు తెలిపారు.ప్రతి రైతు తప్పనిసరిగా ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాలకు అర్హత లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై "మళ్ళీ పెళ్ళి" అబ్బురపరచిన వేడుక



అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగస్టు -19 : అన్నవరం రత్నగిరిపై "మళ్ళీ పెళ్ళి" వేడుక చూపరులను అబ్బురపరచింది. ఒకప్పుడు పెళ్ళి అనేది జీవితంలో ఒక్కసారి మాత్రమే జరిగే వేడుక. ప్రస్తుత ఆధునిక యుగంలో మళ్ళీ మళ్ళీ చేసుకోవచ్చనే నూతన సాంప్రదాయానికి ఈ తొమ్మిది జంటలు నాంది పలికారు.వివరాలలోకి వెళితే, గతంలో రత్నగిరిపై పెళ్ళైన జంటలే,మళ్లీ రత్నగిరికి వచ్చి పెళ్ళిచేసుకున్నారు. విషయం ఏమిటంటే... కొంతమంది జంటలకు పెళ్ళైన తరువాత నుండీ కుటుంబంలో ఆర్థికంగా,ఆరోగ్య పరంగా కొన్ని సమస్యలు వెంటాడుతుండటంతో ఆ జంటలు తమ ఆస్థాన సిద్ధాంతి వద్ద తమగోడు వెళ్ళబోసుకున్నారు. సిద్దాంతి పంచాంగం మరియు సంఖ్యా శాస్త్రం అనుసరించి ఏ మాసంలో అయితే వివాహం చేసుకున్నారో అదే మాసంలో, అదే నెల, అదే తేధీన మళ్ళీ అవే జంటలు తిరిగి వివాహం చేసుకుంటే దోషాలు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయని చెప్పడంతో ఆయన సూచనలు పాటించి ఆనందపురం కు చెందిన మూడు జంటలు, అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన ఆరు జంటలు సత్యదేవుని సన్నిధిలో మళ్ళీ వివాహం చేసుకుని, అందరినీ అబ్బురపరిచారు.

# మండలం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా రాంబాబు



కాజులూరు( జిఎస్ బి వార్త) ఆగస్టు 19 : కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామం లో తిరుమల ఫంక్షన్ హాల్ నందు మండల కార్యవర్గ సమావేశంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారు ల ను ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ నూతన అధ్యక్షులు గా చెల్లుబోయిన రాంబాబు (శ్రీ విద్యానికేతన్, స్కూల్, గొల్లపాలెం, జగన్నాధగిరి ), గౌరవ అధ్యక్షులుగా స్టీఫెన్ బాబు ( సెయింట్ జేవియర్స్ స్కూల్) కార్యదర్శి గా ఫిరోజ్ (ఉషోదయ స్కూల్, గొల్లపాలెం), కోశాధికారి గా పేరూరి కేతన్ ప్రిన్స్ (కాకతీయ స్కూల్ గొల్లపాలెం ) లను గత సంవత్సరం అధ్యక్షులుగా ఉన్న తిరగాటి కిషోర్ కుమార్ గౌరవ అధ్యక్షులు స్టీఫెన్ బాబు మిగిలిన సభ్యులందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పచెప్పుతూ గత విద్యా సంవత్సరంలో నాకు ఇచ్చిన సపోర్ట్ కి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గం కు కూడా సహకరించి యూనియన్ను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు నూతనంగా ఎన్నికైన రాంబాబు అధ్యక్షులుఫిరోజ్ కార్యదర్శి ప్రిన్స్ లు మాట్లాడుతూ మాకు ఈ అవకాశాన్నిచ్చిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ మాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తామని యూనియన్ విధి విధానాలకు భంగం కలగకుండా ప్రయత్నిస్తామని మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేస్తామని రాంబాబు తెలిపారు

# చట్టబద్ధత లేని రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల చెలగాటం తగదు



కాకినాడ సిటీ ఆగస్టు 19 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీని అమలు చేశామని చెప్పుకునేందుకే నిర్ణయం తీసుకుంటే, భవిష్యత్‌లో తీవ్ర న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని, ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 34 శాతం బీసీ కోటాను కలిపితే మొత్తం రిజర్వేషన్లు 59.85 శాతానికి చేరుతాయని తెలిపారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను 50 శాతం పరిమితిని ఉల్లంఘించారనే కారణంతో న్యాయస్థానం కొట్టివేసిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల అమలులో సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్'ను పాటించి, స్థానిక సంస్థల వారీగా వెనుకబాటుతనంపై పక్కా గణాంకాలను సేకరించాల్సి ఉంటుందని రమణరాజు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రత్యేక కమిషన్ల ద్వారా శాస్త్రీయంగా సమాచారం సేకరించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లకు న్యాయస్థానాల అనుమతి లభించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ గత అనుభవాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం జీవోలు జారీ చేసి, అనంతరం కోర్టు కేసుల కారణంగా ఎన్నికలు వాయిదా పడే పరిస్థితి రాకూడదన్నారు. బీసీలకు చట్టబద్ధమైన రక్షణలతో రిజర్వేషన్లు అమలు చేస్తూనే, కేంద్ర నిధులు మురిగిపోకుండా సకాలంలో పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రమణ రాజు ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




సామర్లకోట, ఆగస్టు 19, జి ఎస్ బి వార్త : ఫోటోగ్రఫీని ఒక వృత్తిగా మాత్రమే కాకుండా కళ గా గుర్తించి ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామర్లకోట గడియారం సెంటర్ ఉషా స్టూడియో వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ ప్రాధాన్యత, సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ రంగంలోచోటుచేసుకుంటున్న మార్పులపై చర్చించారు. 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'డాగ్యురోటైప్' సాంకేతికతను ప్రపంచ మానవాళికి ఉచిత బహుమతిగా ప్రకటించిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ సృష్టికర్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక మంచి ఛాయాచిత్రం కేవలం ఒక సంఘటనను మాత్రమే కాకుండా, ఆ కాలానికి సంబంధించిన జ్ఞాపకాలను, భావోద్వేగాలను భవిష్యత్ తరాలకు అందించే శక్తిని కలిగి ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రఫీని కేవలం వృత్తిగా కాకుండా ఒక కళగా, చరిత్రను భద్రపరిచే మాధ్యమంగా గుర్తించి ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇరుసుమల్ల సూరిబాబు, గణేష్ ఘనంగా పూలమాలలు దుస్సాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు దర్శి పార్టీ సత్యానందం, నాని, సారా శ్రీను, రాముసూరిబాబు, చక్రి, నాలం శ్రీను, పెదిరెడ్ల శ్రీనివాస్, టేకు శీను, చింతల సత్యం, తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల రక్షణకు ముమ్మర చర్యలు : మంత్రి అచ్చం నాయుడు



అమలాపురం, ఆగస్టు 19( జి ఎస్ బి వార్త ): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలోని ఫిషరింగ్ ల్యాండ్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, ముమ్మిడివరం స్థానిక శాసనసభ్యులు దాట్ల బుచ్చిరాజు, మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ లతో కలిసి ఆయన క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ, గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గల్లంతయిన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు భరోసా కల్పించే దిశగా పనిచేయాలని మంత్రి కోరారు. అదేవిధంగా రాష్ట్ర మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం, పోలీస్, మెరైన్ విభాగాలు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని తెలిపారు. ఆగస్టు 3వ తేదీన ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి (ముత్యాలమ్మ బోటు)లిలిలో ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారు.

# ఆగస్టు 22న రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు - జిల్లా ఉపాధి అధికారి సిహెచ్. శిరీష



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని ఉపాధి కార్యాలయం ప్రాంగణంలో ఆగస్టు 22వ తేదీ (శనివారం) ఉదయం 9:00 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సిహెచ్. శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ప్రముఖ శ్రీరామ్ ఆటోమొబైల్స్ మరియు రమాదేవి హాస్పిటల్స్ కంపెనీలలో పలు పోస్టల భర్తీకొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆమె తెలిపారు. పదవ తరగతి,ఇంటర్, ఐ టి ఐ, ఏదైనా డిగ్రీ, డిప్లొమా లేదా పూర్తి చేసి అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా వఎజూశ్రీశీఎవత్.ఖజూ.స్త్రశీజ.అఅ లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ మరియు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి సిహెచ్ శిరీష తెలిపారు.

# మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్.



అమలాపురం (జిఎస్ బి వార్త) : మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు, లోపాలకు తావులేకుండా ముందస్తు సన్నాహక ప్రక్రియను సమగ్రంగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనిల్ చంద్ర పునేఠా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ముందస్తు సన్నాహక ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల జాబితాల ప్రచురణ, ఎన్నికల సంబంధిత ప్రచురణలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల గుర్తింపు, రిజర్వేషన్ల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ముందస్తు సన్నాహక చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 10,90,975 మంది ఓటర్లు ఉన్నారని, జిల్లాలోని 19 మండలాల పరిధిలో 342 గ్రామ పంచాయతీలకు సంబంధించి 3,878 వార్డులను గుర్తించినట్లు తెలిపారు. వీటి పరిధిలో మొత్తం 3,968 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ల జాబితా పేజీలను నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన చోట అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రెండు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదిత ఓటర్ల జాబితా పేజీల అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల గుర్తింపు, జాబితాల విభజన, ప్రచురణ తదితర ప్రక్రియలను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతం

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల గుర్తింపు, వర్గీకరణ, వర్తింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిల్లో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా సిద్ధం చేయాలని సూచించారు. రిజర్వేషన్ల ఖరారులో ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎన్నికల కమిషన్ నిబంధనలు, అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పోలింగ్ విధానం, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఓటర్ల జాబితాల నిర్వహణ, ఎన్నికల సామగ్రి వినియోగం, విధులు--బాధ్యతలు, ఎన్నికల నిబంధనలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శిక్షణ అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తమకు అప్పగించిన బాధ్యతలపై ఎటువంటి సందేహాలు లేకుండా చూడాలని, అవసరమైన చోట ప్రాక్టికల్ శిక్షణ కూడా అందించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అన్ని ముందస్తు చర్యలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది, శిక్షణ, రిజర్వేషన్లు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వి సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారిని శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# భావాన్ని వ్యక్తీకరించడానికి భాషతో పనిలేకుండా ప్రపంచాన్ని ఏకం చేసే ఏకైక కళ ఫోటోగ్రఫీ..



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ సర్పవరం జంక్షన్ లో జస్వంత్ స్టూడియో లో ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా లూయిస్ డాగ్యురే చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకినాడ ఫోటోగ్రఫర్స్ సంఘం అధ్యక్షుడు వీర్రాజు మాట్లాడుతూ

"?1839లో ఫ్రెంచ్ ప్రభుత్వం "డాగ్యురోటైప్" అనే మొదటి ప్రాక్టికల్ ఫోటోగ్రఫీ ప్రక్రియను అధికారికంగా ప్రపంచానికి పరిచయం చేసిందని, దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఈ రోజును జరుపుకుంటారని,ఫోటోగ్రఫీ కళను, సైన్స్‌ను మరియు దాని వెనుక ఉన్న ఫోటోగ్రాఫర్ల ప్రతిభను గుర్తించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం నుండి వచ్చిందని ఫొటో అంటే కాంతి, గ్రాఫి అంటే తీసుకోవడం అని , ఒక చిత్రం వేయి పదాల కంటే శక్తివంతమైనదని భావోద్వేగాలు, చారిత్రక ఘట్టాలు మరియు అందమైన జ్ఞాపకాలను కాలంలో బంధించి తరతరాలకు అందించే అద్భుతమైన మాధ్యమం ఫోటోగ్రఫీ అని, భావాన్ని వ్యక్తీకరించడానికి భాషతో పనిలేకుండా ప్రపంచాన్ని ఏకం చేసే ఏకైక కళ ఫోటోగ్రఫీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, జస్వంత్ శ్రీనివాస్, మనోహర్,రవి, మోహన్, రాము, గంగాధర్, శివాజి, బాబీ పాల్గొన్నారు.

# పురోహితుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



అనపర్తి ఆగస్టు 19( జి ఎస్ బి వార్త ) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో క్వశ్చన్ అవర్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పురోహితుల సమస్యలను ప్రస్తావించడంపై బ్రాహ్మణ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా పురోహితుల సమస్యలపై సమైక్యంగా పోరాడుతోందని రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్ శర్మ నేతృత్వంలో జరుగుతోందని వివరించారు. పౌరోహిత్యాన్ని బ్రాహ్మణుల కుల వృత్తిగా గుర్తించాలని పురోహితుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని, ఇప్పటికే పలు వినతి పత్రాలు అందజేశామని పేర్కొన్నారు రాబోయే పుష్కరాల్లో పురోహితులకు తగు ప్రాధాన్యత కల్పించాలని అందరి విజ్ఞప్తిని తమ వాణి ద్వారా ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి అనపర్తి బ్రాహ్మణ పురోహితులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ ప్రతినిధులు మారేళ్ళ గంగరాజు శర్మ, అనపర్తి గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి, రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులు జి ఎల్ రవి శంకర్,రెడ్డి సురేష్ శర్మ, నాగదేవర సూరిబాబు శర్మ బ్రదర్స్, ధరణికోట శివార్చకులు రాజా తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## జైలర్ 2 ఫస్ట్ సింగిల్ కి ముహూర్తం ఫిక్స్.. మాస్ జాతరే!

సాధారణంగా సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లతో పోల్చుకుంటే హీరోలకు లైఫ్ టైం చాలా ఎక్కువ. అందులో భాగంగానే హీరోలు తమ సినిమాలతో వరుస ఫ్లాప్ లు చవిచూసిన ఏదో ఒక సినిమా పడితే మాత్రం గట్టి కంబ్యాక్ ఇస్తారు. అయితే అలా కం బ్యాక్ ఇచ్చేవరకు హీరోలు కూడా నిందలు మోయక తప్పదు. ఒక హీరో వరుసగా ఫ్లాప్ లు చవి చూశారు అంటే.. ఇక ఆ హీరో పనైపోయింది.. బుట్ట సర్దే టైం వచ్చేసింది అని కొంతమంది అంటే.. మరి కొంతమంది రిటైర్మెంట్ తీసుకోవాల్సింది.. ఇంకా ఎందుకు సినిమాల్లో చేస్తున్నారు అని అనే యాంటీ ఫ్యాన్స్ కూడా లేకపోలేదు. అలాంటి ఎన్నో విమర్శల నుంచి తనను తాను నిరూపించుకుంటూ అందరినీ ఆశ్చర్యపరిచారు రజినీకాంత్. ఒకప్పుడు అద్భుతమైన చిత్రాలతో బ్లాక్ బస్టర్ విజయాలతో సూపర్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్న ఈయన గత కొంతకాలంగా సరైన సక్సెస్ లేక ఇబ్బందులు పడ్డారు. కానీ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ సినిమా చేసి మళ్లీ తనను తాను ప్రూవ్ చేసుకున్నారు రజినీకాంత్. అప్పటినుంచి ఆయన చేస్తున్న ప్రతి సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంటూ దూసుకుపోతోంది. ఇకపోతే ఆయన కెరీర్ను మళ్ళీ నిలబెట్టిన జైలర్ సినిమా సీక్వెల్ ఇప్పుడు త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే .ఒకవైపు షూటింగు వేగంగా జరుగుతుండగా మరొకవైపు చిత్ర బృందం సినిమా అప్డేట్స్ వదులుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా జైలర్ 2 నుంచి మేకర్స్ ఒక అదిరిపోయే అప్డేట్ విడుదల చేశారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్మెంట్ ను తాజాగా పంచుకుంది. ఆగస్టు 21వ తేదీన ఈ సినిమా నుంచి మొదటి పాటను విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఈ చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్ బ్యానర్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ రజినీకాంత్ లేటెస్ట్ పిక్ ని పంచుకుంది. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అభిమానులలో విపరీతమైన క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. మొదటి భాగం మ్యూజిక్ తో ఏ విధంగా థియేటర్లను షేక్ చేసిందో.. ఇప్పుడు ఈ సీక్వెల్ మూవీతో అంతకుమించి మ్యూజిక్ అందించడానికి అనిరుద్ సిద్ధమయ్యారు. మరోవైపు ఈ సినిమాను అక్టోబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో చాలా గ్రాండ్గా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాబోయే ఫస్ట్ సింగిల్ యూట్యూబ్లో సరికొత్త రికార్డు క్రియేట్ చేయడం ఖాయమని , మాస్ జాతరకి సిద్ధం అవ్వాలి అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఈ చిత్రంలో రజినీకాంత్ తో పాటు మొదటి భాగంలో నటించిన చాలామంది ఇందులో కొనసాగుతున్నారు. అలాగే విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. నిర్మల్ ఎడిటింగ్ బాధ్యతలను తీసుకున్నారు. దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.




## ప్రభాస్ 'స్పిరిట్' వాయిదా వార్తలపై టి-సిరీస్ క్లారిటీ

పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ - పవర్ ఫుల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం -స్పిరిట్- విడుదల తేదీపై ప్రస్తుతం ట్రేడ్ వర్గాలు సహా ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఈ చిత్రం ఈద్ 2027 రేసు నుంచి తప్పుకుందని.. ఇంకా షూటింగ్ పెండింగ్ ఉండటం వల్ల జూన్ 2027కి వాయిదా పడే అవకాశం ఉందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ప్రముఖ హిందీ పోర్టల్లో వచ్చిన ఈ వాయిదా వార్తలను చిత్ర నిర్మాణ సంస్థ టి-సిరీస్ గట్టిగా ఖండించడంతో ఈ వ్యవహారంలో స్పష్టత వచ్చింది. -స్పిరిట్- చిత్రీకరణకు సంబంధించి ఇంకా దాదాపు 75 రోజుల షూటింగ్ బ్యాలెన్స్ ఉంది. ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటం.. అతడి కాల్షీట్లు వేర్వేరు సినిమాలకు కేటాయించాల్సి రావడం వల్ల ఈద్ 2027 నాటికి చిత్రీకరణ పూర్తి చేయడం సందీప్ రెడ్డి వంగాకు సవాలుగా మారనుందని గుసగుసలు వినిపించాయి. ఈ కారణంతోనే టి-సిరీస్ నిర్మాతలు ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్ 2027లో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కథనాలొచ్చాయి. ఒకవేళ -స్పిరిట్- ఈద్ బరి నుంచి తప్పుకుంటే.. అదే సమయంలో విడుదలకు వస్తున్న సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబినేషన్ చిత్రానికి సోలో రిలీజ్ దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపించాయి. రెండు భారీ పాన్-ఇండియా సినిమాల మధ్య ఎదురయ్యే అతిపెద్ద బాక్సాఫీస్ క్లాష్ ని ఆపేందుకు అవకాశం ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. బాలీవుడ్లో సల్మాన్కు అత్యంత కీలకమైన పండుగ సీజన్ ఈద్ కావడంతో.. -స్పిరిట్- వాయిదా ఆయన సినిమా బాక్సాఫీస్ వసూళ్లకు కలిసొచ్చే అంశంగా మారేదని భావించారు. అయితే ఈ విశ్లేషణలు .. వాయిదా రూమర్లపై టి-సిరీస్ ప్రతినిధి వెంటనే స్పందించి క్లారిటీ ఇచ్చినట్టు బాలీవుడ్ హంగామా తన కథనంలో పేర్కొంది. --మేం స్పిరిట్ సినిమా విడుదల ప్రణాళిక ప్రకారమే వేగంగా ముందుకు వెళ్తున్నాం. ముందుగా ప్రకటించిన విధంగానే 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని గ్రాండ్గా విడుదల చేయడానికి పనులు జరుగుతున్నాయి. విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదు!-- అని అధికారికంగా స్పష్టం చేసినట్టు సదరు కథనం పేర్కొంది. దీంతో ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వాయిదా వార్తల్లో నిజం లేదని తేలిపోయింది. సందీప్ రెడ్డి వంగా శైలికి ప్రభాస్ మాస్ ఇమేజ్ తోడవ్వడంతో -స్పిరిట్- పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో భారీ అంచనాలేర్పడ్డాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు మేకింగ్ పరంగా ఆలస్యాలు సహజమే అయినా మేకర్స్ ఇప్పుడే స్పష్టత ఇవ్వడం ద్వారా బిజినెస్ సహా ఫ్యాన్స్ హైప్‌కి ఎలాంటి అడ్డంకులు కలగకుండా చూసుకున్నారు. అనుకున్న షెడ్యూల్ ప్రకారం 5 మార్చి 2027 న బాక్సాఫీస్ వద్ద -స్పిరిట్- ఎలాంటి సునామీ సృష్టిస్తుందో వేచి చూడాలి. అలాగే ప్రముఖ తెలుగు మీడియా చానెల్ ప్రతినిధి సోర్స్ ప్రకారం.. -స్పిరిట్- వాయిదా పడేందుకు ఆస్కారం లేదని కూడా ఒక క్లారిటీ వచ్చింది.




## బాసిజమా? రౌడీయిజమా? గ్యాంగ్‌లీడర్ ట్రెండ్‌ను మళ్లీ తెస్తున్న మెగాస్టార్!

తెలుగు చిత్రసీమలో --ట్రెండ్ మారినా.. టైమ్ మారినా.. స్టైల్ మాత్రం బాస్‌దే-- అని మెగాస్టార్ చిరంజీవి మరోసారి నిరూపించారు. ఆయన లేటెస్ట్ ఫోటోగ్రాఫ్ సోషల్ మీడియాలో ప్రత్యక్షమవ్వడమే ఆలస్యం.. ఫ్యాన్స్- నెటిజన్లు ఆ ఫోటోషూట్‌ని విపరీతంగా వైరల్ చేస్తున్నారు. నల్లటి కొల్లార్డ్ టీ-షర్ట్.. లూజ్ ఫిట్ గ్రే డెనిమ్ జీన్స్.. వైట్ స్నీకర్స్‌తో పాటు కళ్లకు నల్లటి గాగుల్స్ ధరించి చిరు ఇచ్చిన ఈ పోజ్ చూస్తుంటే.. తొంబైల కాలం నాటి -రౌడీ అల్లుడు-, -గ్యాంగ్ లీడర్- రోజులంటి మాస్ అండ్ క్లాసీ లుక్ మళ్లీ కళ్లముందు ప్రత్యక్షమైనట్లే అనిపిస్తోంది. 60 ఏళ్లు దాటినా కూడా చిరంజీవి మెయింటెనెన్స్ చూసి కుర్ర హీరోలు సైతం అసూయ పడేలా ఉన్నారు! వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని.. తనలోని గ్లామర్.. స్టైల్ ఐకాన్ ఇమేజ్ ఎప్పటికీ తగ్గదని ఆయన ఈ లుక్‌తో మరోసారి నిరూపిస్తున్నారు. బాడీ లాంగ్వేజ్.. ఫేషియల్ కట్... గడ్డం స్టైల్... చేతులు జేబులో పెట్టుకుని గోడకు ఆనుకుని నిలబడిన తీరు ప్రతీదీ మెగా అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది. ఈ అవుట్‌ఫిట్‌కి ఆయన ఎంచుకున్న బ్లాక్ సన్‌గ్లాసెస్- క్లాసీ రిస్ట్ వాచ్ ఆయన పర్సనాలిటీకి మరింత రాయల్ టచ్ ఇచ్చాయి. డ్రెస్సింగ్ సెన్స్ విషయంలో చిరు ఎప్పుడూ ట్రెండ్‌కి తగ్గట్టు అప్‌డేట్ అవుతుంటారు. డార్క్ పోలో షర్ట్‌కి కాంట్రాస్ట్ ఇచ్చేలా గ్రే షేడ్ లూజ్ డెనిమ్ వేసుకోవడం.. దానికి కాజువల్ వైట్ స్నీకర్స్ జత చేయడం ఆయనలోని యంగ్ ఫ్యాషన్ టేస్ట్‌ని ప్రతిబింబిస్తోంది. ఒకవైపు కుర్రకారు ఫాలో అయ్యే క్యాజువల్ స్ట్రీట్ స్టైల్ వైబ్‌ని ఇస్తూనే... మరోవైపు తనదైన పవర్‌ఫుల్ -బాస్- ఛరిష్మాను ఏమాత్రం తగ్గకుండా కాపాడుకోవడం ఒక్క మెగాస్టార్‌కే సాధ్యమైంది. అయితే సోషియో ఫాంటసీ - డివోషనల్ టచ్‌తో రాబోతున్న -విశ్వంభర- చిత్రంలోని లుక్‌కి ఈ ఫోటో పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఓ వైపు డివోషనల్ అండ్ యాక్షన్ ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న -విశ్వంభర-లో గంభీరమైన పాత్రలో కనిపిస్తూనే.. మరోవైపు రియల్ లైఫ్‌లో మాత్రం నేటికాలపు కుర్రాళ్లకు పోటీ ఇచ్చేలా క్యాజువల్ మోడర్న్ డ్రెస్సింగ్‌తో అలరిస్తున్నారు. -విశ్వంభర-లో కూడా మెగాస్టార్ పాత్ర అత్యంత యూత్‌ఫుల్‌గా.. శక్తివంతంగా ఉండబోతోందని సమాచారం. ఏది ఏమైనా.. బాసిజమైనా.. రౌడీయిజమైనా అది ఒక్క మెగాస్టార్‌కే చెల్లుతుంది. తొంబైలలో ఎంతోమందిని తన డ్రెస్సింగ్ సెన్స్- హెయిర్‌స్టైల్స్‌తో ఇన్‌స్పైర్ చేసిన చిరంజీవి ఈ 2026లోనూ అదే స్టైల్‌తో ట్రెండ్‌సెట్టర్‌గా నిలుస్తున్నారు. ఆయనలోని ఈ ఎనర్జీ .. ఫ్యాషన్ సెన్స్ చూస్తుంటే మునుముందు ఆయన బాక్సాఫీస్ వద్ద చూపించబోయే మాస్ ఊచకోతకు ఇది జస్ట్ సాంపిల్ మాత్రమే అని అర్థమవుతోంది. చిరు నటించిన విశ్వంభర్ రిలీజ్ తేదీని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అలాగే బాబి దర్శకత్వంలోను ఆయన ఒక మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్న సంగతి తెలిసిందే.





చిత్రాంగద సింగ్ ఆకర్షణీయమైన ఫోటో మరియు చిరస్మరణీయ కెరీర్

## సింపుల్ లుక్.. కుర్రకారు గుండెల్లో గుబులు!



అందం, అభినయంతో ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తున్న నభా నటేష్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఒకసారి పట్టు చీరలో సాంప్రదాయంగా కనిపిస్తూ.. లంగా ఓణీలో తెలుగింటి ఆడపడుచులా అందరి హృదయాలను దోచుకునే ఈ ముద్దుగుమ్మ.. మరొకవైపు మోడ్రన్ డ్రెస్ లతో యువతను ఆకట్టుకుంటుంది. ఫ్యాషన్ సెన్స్ కి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న నభా నటేష్ తాజాగా మరో అవుట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. తాజాగా షార్ట్ మినీ డ్రెస్ ధరించిన ఈమె..ఇందులో సింపుల్ గా కనిపిస్తూనే తన స్టన్నింగ్ ఫోజ్ లతో కుర్రకారును తన వశం చేసుకుంది. ముఖ్యంగా పింక్ అండ్ వైట్ సింపుల్ డ్రెస్ ధరించి,ఎటువంటి జ్యువెలరీ ధరించకుండా సింపుల్గా క్యాజువల్ గా కనిపించి అందరి హృదయాలను దోచుకుంది. పైగా వర్షం పడిన వేళ మెట్లపై స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది. మనసులో పల్లెటూరి అమ్మాయి భావాలు కలుగుతున్నాయి అంటూ పంచుకున్న క్యాప్షన్ ఆకట్టుకుంటుంది. మొత్తానికి అయితే లేటెస్ట్ లుక్కుతో సరికొత్త ఫోజులతో మెప్పించే ప్రయత్నం చేసింది నభా నటేష్. 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లాలో శృంగేరిలో జన్మించింది. మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసిన నభా నటేష్ కన్నడ ఇండస్ట్రీలో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన వజ్రకాయ ద్వారా తన అరంగేట్రాన్ని చేసింది. 2015లో కన్నడ సూపర్ స్టార్ శివరాజు కుమార్ తో కలిసి ఈ సినిమా ద్వారా ఆమె అరంగేట్రం జరిగింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఇండస్ట్రీలోకి రాకముందు 2013లో సెమినా మిస్ ఇండియా బెంగళూరులో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించింది. తొలి తెలుగు చిత్రం.. 2018లో తొలిసారి నన్ను దోచుకుందువటే అనే చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఆర్ఎస్ నాయుడు దర్శకత్వంలో సుధీర్ బాబు, నభానటేష్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను పరవాలేదు అనిపించింది. పైగా అటు సుధీర్ బాబుకి కూడా ఇదే తొలి చిత్రం కావడం గమనార్హం. ఈ చిత్రం తర్వాత ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్ వంటి చిత్రాలతో ఆకట్టుకున్న ఈమె మళ్లీ కొంతకాలం గ్యాప్ తీసుకొని నాగబంధం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. నభా నటేష్ ప్రస్తుత చిత్రాలు.. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా తెరకెక్కుతున్న స్వయంభు అనే యాక్షన్ అడ్వెంచర్ పీరియాడిక్ డ్రామాలో హీరోయిన్గా నటిస్తోంది. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతున్న ఈ సినిమాతో పాన్ ఇండియా స్టేటస్ ను సొంతం చేసుకోవాలని పరితపిస్తోంది నభానటేష్. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. మరి భారీ అంచనాల మధ్య ఈనెల ఆఖరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఈమెకు ఎలాంటి స్టేటస్ ను అందిస్తుందో చూడాలి.

## సానియా మీర్జా రెండో పెళ్లి? వరుడు ఎవరో తెలుసా?



భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా రెండో వివాహం చేసుకోబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కథనాలు తెగ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం దుబాయ్‌లో నివాసముంటున్న ఆమె ఒక విదేశీయుడితో ప్రేమలో ఉన్నారని.. త్వరలోనే వారిద్దరూ పెళ్లి పీటలు ఎక్కబోతున్నారని రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అసలు ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలుసుకుందాం. వైరల్ అవుతున్న కథనాలు ఏమిటి? సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో చక్కర్లు కొడుతున్న సమాచారం ప్రకారం.. సానియా మీర్జా కొంతకాలంగా ఒక విదేశీయుడితో సన్నిహితంగా ఉంటున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఆమె కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో దుబాయ్‌లోనే ఈ పెళ్లి వేడుక చాలా సింపుల్‌గా జరగనుందని ప్రచారం చేస్తున్నారు. అధికారిక స్పష్టత ఉందా? ఈ పుకార్లపై సానియా మీర్జా కానీ.. ఆమె కుటుంబ సభ్యులు కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఆమె టీమ్ నుంచి కూడా ఈ వార్తలను ధృవీకరించే సమాచారం వెలువడలేదు. కాబట్టి ప్రచారంలో ఉన్న ఈ కథనాలు కేవలం రూమర్లు మాత్రమేనని, వాటిలో ఎటువంటి వాస్తవం లేదని తెలుస్తోంది. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై తరచూ వచ్చే ఆధారం లేని సోషల్ మీడియా ప్రచారాల్లో ఇది కూడా ఒకటిగా కనిపిస్తోంది. సానియా మీర్జా వ్యక్తిగత జీవితం సానియా మీర్జా 2010లో పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పట్లో వీరి పెళ్లి అంతర్జాతీయంగా ఎంతో చర్చనీయాంశమైంది. ఈ దంపతులకు 'ఇజాన్ మీర్జా మాలిక్' అనే కుమారుడు ఉన్నాడు. సుదీర్ఘకాలం కలిసి ఉన్న ఈ జంట 2024లో అధికారికంగా విడాకులు తీసుకుని విడిపోయారు. ఆ తర్వాత షోయబ్ మాలిక్ పాకిస్తానీ నటి సనా జావేద్‌ను రెండో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సానియా ఏం చేస్తున్నారు? ఆట నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సానియా మీర్జా తన పూర్తి సమయాన్ని కుమారుడు ఇజాన్ పెంపకానికే కేటాయిస్తున్నారు. తన కుమారుడితో కలిసి దుబాయ్‌లోనే స్థిరపడిన ఆమె, టెన్నిస్ అకాడమీల నిర్వహణ, వ్యాపారాలు,వివిధ సామాజిక కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నారు. అలాగే పలు అంతర్జాతీయ క్రీడా పోటీలకు వ్యాఖ్యాతగా కూడా వ్యవహరిస్తున్నారు. సానియా మీర్జా రెండో పెళ్లి వార్తలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవు. సానియా లేదా ఆమె కుటుంబం నుంచి అధికారికంగా స్పందించే వరకు ఈ వార్తలను కేవలం సోషల్ మీడియా రూమర్లుగానే పరిగణించాల్సి ఉంటుంది.

GODAVARI BHAVISHATH
# VAARTHA
GODAVARI SPECIAL BULLITIN

## CM Vijay Runs TN on 4 AM Calls and 20-Hour Days, Says Minister



As Tamil Nadu's actor-turned-politician Chief Minister Vijay completes 100 days in office, his close aide and Public Works and Sports Development Minister Aadhav Arjuna has lifted the curtain on the CM's punishing daily routine — one that reportedly stretches to nearly 20 hours a day. Speaking at a function in Chennai, Arjuna described Vijay's transformation from the state's most beloved film star to a full-time administrator as dramatic, saying the Chief Minister now devotes almost the entire day to matters of governance. "Our leader works 18 to 20 hours a day. He calls us as early as 4 in the morning and asks exactly what's happening in each department. That's the kind of Chief Minister Tamil Nadu has got," Arjuna said. Rather than basking in the glow of his party's stunning electoral victory, Vijay has been laser-focused on how quickly the promises made to voters can be delivered, according to the minister. Arjuna said that from the very day he took charge, Vijay has functioned inside the Secretariat like a "political monk," carrying none of the arrogance that can come with power and remaining singularly devoted to public service.

The minister added that within its first 100 days, the government has already moved firmly against corruption and financial leakages, with the Chief Minister issuing specific directives to bring greater transparency to administration. While uprooting decades-old corruption at the grassroots level overnight isn't realistic, Arjuna said the government is determined to clean up the system starting from the very top.

## DC Edit | Youth Power Triumphs, In Ranchi As At Jantar Mantar

The power of youth as exhibited in their right to protest — under Article 19 of the Constitution as the Supreme Court reminded the authorities — has prevailed in spectacular fashion. From Jantar Mantar to Jharkhand, the protesters, be they students, job aspirants or a collective of young people gathering under the banner of the Cockroach Janta Party, achieved their aims in bringing about the resignation of the Union education minister and the cancellation of the JSSV-CGL and TDPL-conducted recruitment examinations in Jharkhand. The students and youth braved the power of the state that manifested in brutal methods of crowd control like lathi charges, baton strikes, pellet guns, water cannons and iron barricades, protesters' names mentioned in FIRs following the use of surveillance methods like facial recognition, etc. With fasting leaders and fearless frontliners in protest action they drove home their point about the fecklessness of governments in handling subjects that hold great significance for young people like entrance exams and recruitment tests. A movement that amalgamated around a march to Parliament may not end with Jantar Mantar and Jharkhand. Both protests, which ran in the face of government reluctance to hold parleys early with the protesters to find out their grievances only to bend when there was no alternative to conceding justifiable demands may be just the beginning of a display of the power of young people who are riddled with anxieties and doubts over their future.

The history of youth struggles goes back a long way in India too, beginning with youth participation in the freedom struggle and the ringing in of a change of guard in Tamil Nadu with the anti-Hindi agitation in the 1960s. The CJP and student union-led protests in Delhi and Ranchi will go down in history as an inflection point in which the young people found their voice to protest blatant injustice as in exam paper leaks and state-driven recruitment processes for government jobs in which politicians also meddle.

It is the life of students, which is at stake, top court judges said. It is not as if political leaders were unaware of this when so many instances of shoddy conduct of examinations, paper leaks and corruption by mafia had popped up periodically to remind them that the system was sporting gaping holes and



that not enough was being done by government agencies that have taken over centralised tests that are supposed to determine merit among millions of aspirational young Indians. The fundamental error of the state was in tackling the protests as a law and order problem rather than the outpouring of genuine student grievances. Exam reforms are being talked about now and enquiry panels being formed to probe the excesses of the Delhi police – not that the Jharkhand police were any less in demonstrating brutality or registering cases against protesters — after the demonstrators had withstood nearly a whole month of privation just to register their angst over an uncaring system. A stubborn Union ministry that refused to see quickly enough the reason behind the unrest and a vacillating state chief minister who trotted out pedantic excuses for not cancelling the exams earlier were symptomatic of the response of authority to the expression of dissent. The political implications for governments that get elected for five-year terms should not matter here so much as the establishment of a renewed force in India of a youth empowered in its awakening from a slumber of decades.

## UAE Says Iran Fired Two Ballistic Missiles at Its Territory



Dubai: The United Arab Emirates on Tuesday accused Iran of firing two ballistic missiles at its territory, neither of which hit land. "UAE air defenses detected two ballistic missiles launched from Iran toward the country, with the first falling outside the country's territorial waters, while the second fell within the territorial waters," said a statement posted by the ministry on X.

## Maharashtra Cabinet Clears Rs 6,477 Crore for Jayakwadi Irrigation Project Phase-II

MUMBAI: The Maharashtra Cabinet on Tuesday approved a financial provision of Rs 6,477.88 crore for Phase-II of the Jayakwadi project, paving the way for faster implementation of the Majalgaon Dam project on the Sindphana River in the Godavari basin. The project is expected to provide irrigation to around 1.31 lakh hectares across Chhatrapati Sambhajinagar, Ahilyanagar, Beed, Parbhani and Nanded districts. It is also expected to support industrial water supply, fisheries and power generation. Meanwhile, as contractors across the state continue to protest over pending bills, the Cabinet approved the use of a new system to ensure timely payment of contractors' dues. The decisions were taken at a Cabinet meeting chaired by Chief Minister Devendra Fadnavis at Mantralaya. Officials said the Jayakwadi Project Phase-II has received its fifth revised administrative approval. "With this, the Majalgaon Dam, with a storage capacity of 454 million cubic metres (MCM), will be completed. The project includes the Majalgaon (Loni Sawangi) lift irrigation scheme, Salimba drip lift irrigation scheme, Shiras Marg low-level barrage, Roshanpuri high-level barrage and the 148-km-long Majalgaon Right Bank Canal, along with six en-route reservoirs — Galhati, Dhond, Ukadgaon, Murambi, Pendu and Subhashnagar. It also includes raising the height of the Majalgaon Masoli project," said an official from the Chief Minister's Office (CMO).

The Jayakwadi Project has been planned in two phases. Under Phase-I, the Jayakwadi Dam, the 208-km-long Paithan Left Bank Canal, branch canals, distributaries, minor distributaries and sub-minor distributaries have been completed. Phase-II is considered an important project for the Marathwada region. The second phase has now received its fifth revised administrative approval of Rs 6,477.88 crore. The works under this phase will include the Paithan Right Bank Canal, Majalgaon Dam and works related to the Majalgaon



Right Bank Canal. The Cabinet also approved the use of the Trade Receivables Discounting System (TReDS) for making payments to micro, small and medium-sized contractors in the Public Works Department. Under the system, the amount due to contractors from the government will be disbursed within 180 days. If the payment is not made within this period, interest will have to be paid for the duration of the delay. The rate of interest will be determined by an Implementation and Monitoring Committee headed by the Additional Chief Secretary of the Public Works Department, the official said.

In another major decision, the Cabinet approved a special rehabilitation policy for Pandharpur, taking into account its religious and traditional significance, the large number of Warkari pilgrims and the urgent need for development works. The policy is expected to accelerate development works worth Rs 3,993.90 crore under the Shri Vitthal-Rukmini Temple precinct and commercial complex plan. Officials said the government is planning to provide compensation of up to Rs 10 lakh to shop owners for three years, based on their annual income. In addition, 250 residents will be provided a monthly rent allowance of Rs 10,000.

## Gold Mine Collapses in Central African Republic, Killing At Least 30 Miners

Bangui: An artisanal gold mining site collapsed Tuesday in the western part of Central African Republic, killing at least 30 miners and leaving others trapped, authorities and residents said. The mine collapsed Tuesday morning in the Abba region of the



prefecture, according to Florian Gaguende, one of the surviving miners. He said rescuers were searching for additional miners believed trapped, but that the chances of finding them alive "is getting slimmer." The sub-prefecture's deputy mayor, Souleymane Bi, said rescuers and residents managed over several hours to pull 30 bodies from the collapsed mine, and that injured miners were receiving treatment.

## Navratna NALCO Collaborates With Research Institutes To Advance Industrial Residue Valorisation

Select Deccan Chronicle Now Bhubaneswar: Central Navratna public sector unit National Aluminium Company Limited (NALCO) has strengthened its R&D initiatives through collaborations with leading national research institutions to develop scalable and commercially viable solutions for industrial residue valorisation and critical mineral recovery. NALCO CMD Brijendra Pratap Singh on Tuesday inaugurated an indigenous pilot plant at the NALCO Research & Technology Centre (NRTC), Bhubaneswar, for processing bituminous coal fly ash and recovering multiple value-added products. The 50-kg-per-day pilot plant has been designed and established by CSIR-IMMT and KIIT with support from NALCO, CSIR and the Union ministry of mines. It is based on a jointly patented process developed by CSIR-IMMT and NALCO for holistic utilisation of coal fly ash. The process enables recovery of alumina, calcium silicate for ceramic applications, quartz residue with potential use in glassmaking, and iron hydroxide residue enriched in rare earth elements (REE), including scandium.



Jagdish Arora, Director (Projects & Technical), Dr Tapas Kumar Pattanayak, Director (HR), Anil Kumar Singh, Director (Commercial), Dr Ramanuj Narayan, Director, CSIR-IMMT, and Prof Jnyana Ranjan Mohanty, Registrar, KIIT, besides senior officials from the institutions, were present. A ground-breaking ceremony was also held for a pilot plant for bauxite residue (red mud) valorisation. The proposed facility will focus on recovering ferro-titanium alloy, metallic iron and rare earth elements from red mud.

Rare earth elements are critical for strategic and high-technology applications, including permanent magnets, electric mobility, renewable energy, electronics and defence. Recovery from secondary resources can improve resource efficiency and supplement primary sources. The fly ash plant is also expected to generate REE concentrate for further research on mixed REE recovery and separation, supporting development of downstream value-added products.

Speaking on the occasion, Singh said NALCO was committed to leveraging research, innovation and strategic partnerships to convert industrial residues into valuable resources. He emphasised that pilot-scale validation of indigenous technologies was an important step towards commercially viable solutions that could strengthen resource efficiency, critical mineral security and the circular economy.

# ప్రతి రోజూ ఉదయం మెంతి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



ప్రతి ఒక్కరి ఇంట్లోని వంట గదిలో ఉండే పోపు గింజల్లో మెంతి గింజలు ఒకటి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే వీటి గింజలను నీళ్లలో నానబెట్టి ఆ నీరు ప్రతి రోజూ ఉదయం తాగడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయంట. జుట్టు పెరుగుదలకు మెంతి నీరు చాలా మంచిది. ఎందుకంటే? మెంతుల్లో ప్రోటీన్, నికోటినిక్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందువలన ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారించడానికి సహాయపడతాయి. అంతే కాకుండా జుట్టు తెల్లబడటం, చుండ్రు, దురద వంటి సమస్యలను కూడా తగ్గించగలంట. అందుకే జుట్టు సమస్యలతో బాధ పడే వారు ఈ నీరు తాగడం మంచి ఎంపిక.

మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. వీటిలో గెలాక్టోమన్నన్ వంటి కరిగే ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. . అందుకే డయాబెటీస్ సమస్యతో బాధపడే వారు తమ డైట్‌లో మెంతి నీరు చేర్చుకోవడం చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

అలాగే బరువు తగ్గాలి అనుకునే వారు తమ రోజును మెంతి నీటితో ప్రారంభించడం వలన సులభంగా బరువు తగ్గవచ్చునంట. ఇందులో అధిక ఫైబర్ ఉంటుంది. అందువలన ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగించడమే కాకుండా జీవక్రియ సాఫీగా సాగేలా చేసి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో సహాయపడుతుందంట. తద్వారా త్వరగా బరువు తగ్గ వచ్చును.

మెంతులలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఒక ఏజెంట్ లాగా పనిచేస్తుంది. మెంతి నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ సాఫీగా సాగిపోయి, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందువలన ప్రతి రోజూ మెంతినీరు తీసుకోవడం వలన ఇది మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

మెంతి నీరు ప్రతి రోజూ తాగడం వలన ఇది మహిళలను పీరియడ్స్ నొప్పి నుంచి బయటపడేలా చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేసి, బురుస్రావం సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అదే విధంగా ఇది అధికరక్తస్రావాన్ని కూడా తగ్గిస్తుంది.

# బజ్జీలు తింటే గ్యాస్ పట్టేస్తుందా..





బజ్జీలు, పకోడీలు అంటే ఇష్టపడని వారుండరు. సాయంత్రం వేళ వేడివేడి బజ్జీలు తింటుంటే ఆ మజానే వేరు. అయితే, వీటిని తిన్న తర్వాత చాలామందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. నూనెలో వేయించిన పదార్థాలు, ముఖ్యంగా శనగపిండితో చేసేవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. ఈ సమస్యకు ఓ అద్భుతమైన చిట్కా ఉంది! బజ్జీ పిండిలో ఒక ప్రత్యేకమైన ఆకును కలిపితే, రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం రెండూ లభిస్తాయి. ఆ రహస్యం ఏంటి, ఆ ఆకు ఏమిటి, అది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం.

బజ్జీలు, పకోడీలు వంటి నూనెలో వేయించిన ఆహార పదార్థాలు (ఫ్రైడ్ ఫుడ్స్) చాలా రుచికరంగా ఉన్నప్పటికీ, కొందరికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా శనగపిండి, నూనె అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టి, గ్యాస్ ఉత్పత్తికి కారణమవుతుంది. అయితే, ఈ సమస్యను తగ్గించడానికి ఒక అద్భుతమైన ఇంటి చిట్కా ఉంది: బజ్జీ పిండిలో లిలివాము ఆకు (అజ్వైన్ లీఫ్)లిలిను కలిపి చేయడం. వాము ఆకును బజ్జీలుగా వేసుకోవడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయి

**వాము ఆకు వల్ల ప్రయోజనాలు**

వాము ఆకు (దీనిని కర్రపూరవల్లి లేదా ఒమవల్లి అని కూడా పిలుస్తారు) దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** వాము ఆకులో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో ఆహారం త్వరగా జీర్ణమై గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి.

**కడుపు ఉబ్బరం తగ్గింపు:** ఇది కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటుంది, అంటే కడుపులో గ్యాస్ పేరుకుపోవడాన్ని నిరోధించి, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**యాంటీమైక్రోబయల్ గుణాలు:** వాము ఆకులో యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ లక్షణాలు కూడా ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**గొంతు, జలుబు ఉపశమనం:** ఇది శ్వాసకోశ సమస్యలకు కూడా మంచిది. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి వాటికి వాము ఆకు రసం లేదా ఆకులను నేరుగా నమలడం ఉపశమనం కలిగిస్తుంది.

**బజ్జీలలో వాము ఆకు ఎలా ఉపయోగించాలి?**

నేరుగా పెద్ద వాము ఆకులను తీసుకుని, వాటిని శనగపిండి మిశ్రమంలో (ఉప్పు, కారం, కొద్దిగా బియ్యప్పిండి కలిపినది) ముంచి బజ్జీల మాదిరిగా వేసుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఇతర బజ్జీలు (ఉల్లిపాయ బజ్జీలు, మిర్చి బజ్జీలు) చేసేటప్పుడు, బజ్జీ పిండి కలిపేటప్పుడే కొన్ని వాము ఆకులను సన్నగా తరిగి గానీ, లేదా కొద్దిగా నలిపి గానీ పిండిలో కలపవచ్చు. ఇది బజ్జీలకు ఒక ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది, అలాగే గ్యాస్ సమస్యను కూడా తగ్గిస్తుంది. ఇలా వాము ఆకును బజ్జీలలో చేర్చడం వల్ల నూనెలో వేయించిన ఆహారం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు, అదే సమయంలో దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

## నిరుపేదలకు ఆసరాగా సానా సతీష్ బాబు : డాక్టర్ చప్పిడి

### సానా పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



కరప, ఆగస్టు 19:(జిఎస్ బి వార్త) మండల పరిధిలోని నడకుదురు గ్రామంలో ఉన్న జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాథ ఆశ్రమంలో బుధవారం రాజ్యసభ సభ్యులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఆశ్రమవాసులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కాకినాడ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో ఏ కార్యక్రమం తలపెట్టినా ఆయన వంతు పాత్ర ప్రత్యేకంగా ఉంటుందని, పెన్షన్లు, నివాస గృహాలు, ఉద్యోగ అవకాశాలు వంటి ఏ అవసరమొచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నారని తెలిపారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి జిల్లాల్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు వైద్య సహాయం కోరే రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ ఎంతోమందికి భరోసానిచ్చారని వెల్లడించారు. ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ ప్రతి క్షణం ఇక్కడి ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తూ సేవలు అందిస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని కోరుకుంటూ, వారి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, కాకినాడ రూరల్ నియోజకవర్గ ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాద్ రావు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చీపురుపల్లి జయేంద్రబాబు నాయకులు కర్రెడ్ల సురేష్, యాసలపు విష్ణు, డాక్టర్ సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలల సంక్షేమ సమితి కాకినాడ జిల్లా చైర్ పర్సన్ గా డాక్టర్ గంట సత్యనారాయణ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలల సంక్షేమ సమితి కాకినాడ జిల్లా చైర్ పర్సన్ గా ప్రభుత్వం డాక్టర్ గంటా సత్యనారాయణ ని నియమించింది. బాలల సంరక్షణ కొరకు గత 25 సంవత్సరాలుగా చేసిన సేవకు ఈ గౌరవం లభించింది. కాకినాడకు చెందిన సత్యనారాయణ పూర్వపు ప్రొఫెసర్ ఆఫలా దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం విశాఖపట్నంలో ప్రొఫెసర్ ఆఫ్ లా గా పని చేశారు. కాకినాడ పీఎస్ రాజు లా కళాశాలకి అప్పట్లో ప్రిన్సిపల్ గా కూడా పనిచేశారు. బాలల సంరక్షణ కోసం ఆయన వ్రాసిన పుస్తకాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురింపబడ్డాయి. ఈ సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చెక్కపల్లి చంటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ పృధ్వీరాజ్, కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ లయన్స్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పలు సామాజిక సంస్థలు ఆయన అభినందించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ స్టేటరీ బాడీ గా ఎస్ దుర్గాదేవి, కే స్రవంతి, పి వెంకటరావు, టి రేణుక సత్య నియమింపబడ్డారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించేలా సైన్స్ పార్క్

### ప్రతి ఒక్కరూ సందర్శించి ప్రత్యేక అనుభూతి పొందాలి

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేలా రాజమహేంద్రవరం సైన్స్ పార్క్‌ను తీర్చిదిద్దడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సైన్స్ పార్క్‌ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ విజ్ఞాన ప్రదర్శనలను వీక్షించడం ద్వారా ప్రత్యేక అనుభూతిని పొందాలని ఆమె సూచించారు. బుధవారం సాయంత్రం రాజమహేంద్రవరం రాజవోలు మెయిన్ రోడ్డులోని ఏపీకాస్ట్--రాజమహేంద్రవరం సైన్స్ సెంటర్ (సైన్స్ పార్క్)ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సందర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ విజ్ఞాన ప్రదర్శనలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న శాస్త్రీయ నమూనాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ఆమె ఆసక్తిగా పరిశీలించారు. సైన్స్ సెంటర్‌లో మొత్తం ఏడు విభాగాలు ఉన్నాయని ఇన్‌చార్జి మేనేజర్ ఎం. దుర్గాప్రసాద్ నాయక్ కలెక్టర్‌కు వివరించారు. ఫన్ సైన్స్, వాటర్ వర్రీస్, ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, తారామండలం, టెంపరరీ ఎగ్జిబిట్స్, యాక్టివిటీ హాల్ విభాగాల్లో వివిధ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్రీడీ ప్రింటర్, రోబోటిక్స్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలను కూడా సందర్శకులకు పరిచయం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పుస్తకాల్లో చదివే విజ్ఞానాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం సైన్స్ పార్క్ ద్వారా లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించు కోవడంతో పాటు, కొత్త విషయాలను అన్వేషించే, ఆలోచించే, సృజనాత్మకంగా ఆవిష్కరించే విధంగా ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, యువతతో పాటు ప్రజలు కూడా సైన్స్ పార్క్‌ను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సైన్స్ సెంటర్ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందని, ప్రతి సోమవారం సెలవు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రవేశ రుసుము రూ. 25, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రూ. 40, ఇతర సందర్శకులకు రూ. 50గా నిర్ణయించినట్లు వెల్లడించారు. సైన్స్ సెంటర్‌లో విద్యార్థులకు విజ్ఞానాన్ని ఆహ్లాదకరమైన రీతిలో అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు, సందర్శకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, నిర్వహణ తదితర అంశాలపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, మెంబర్ సెక్రటరీ డా కె శరత్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సీహెచ్. ఆర్మ్‌స్ట్రాంగ్, ఏపీకాస్ట్ -- రాజమహేంద్రవరం సైన్స్ సెంటర్ మేనేజర్ ఎం. దుర్గాప్రసాద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సంసిద్ధం

### - కలెక్టర్ కీర్తి చేకూరి




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, సంసిద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి వివరించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమీక్షించారు. తూర్పు గోదావరి జిల్లాలో 21 మండలాల పరిధిలో 342 గ్రామ పంచాయతీలు, 4,040 వార్డులు ఉండగా, మొత్తం 13,43,601 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. తొలి దశలో రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లోని 11 మండలాల్లో 175 గ్రామ పంచాయతీలు, రెండో దశలో రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లోని ఒక మండలం లోని 14 గ్రామ పంచాయతీలు, కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లోని 9 మండలాల్లో 153 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ వివరాలు తెలియజేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆగస్టు 18 నుంచి 22 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23, 24 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను గుర్తించి మార్కింగ్ చేస్తారు. ఆగస్టు 25న పంచాయతీ నోటీసు బోర్డులపై ముసాయిదా జాబితాలను ప్రచురిస్తారు. ఆగస్టు 26 నుంచి 28 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 2 వరకు అభ్యంతరాలపై విచారణ, తుది నిర్ణయం తీసుకుని ముసాయిదా జాబితాలను సిద్ధం చేస్తారు. సెప్టెంబరు 3 నుంచి 6 వరకు గ్రామసభల్లో జాబితాలను ధ్రువీకరించి, సెప్టెంబరు 7న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లతో కూడిన తుది జాబితాలను ప్రచురిస్తామన్నారు. పోలింగు కేంద్రాల్లో మౌలిక వసతులు

పోలింగు కేంద్రాల గుర్తింపు, జాబితాల తయారీ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి పోలింగు కేంద్రాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర సదుపాయాలను ముందుగానే పరిశీలించి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోనూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పింక్, వైట్ వోవ్ పేపర్‌ను ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, షెడ్యూల్ ప్రకారం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని వివరించారు.

## 25న పవిత్రోత్సవము 26న వెంకన్న సహస్రనామ హోమము.



కాకినాడ ఆగస్టు 19 (జిఎస్ బి వార్త) అత్యంత పుణ్యప్రదమైన శ్రావణమాసంలో 25న పవిత్రోత్సవ కార్యక్రమాన్ని మరియు శ్రవణా (26) నక్షత్రం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి సహస్రనామాలతో విశేష హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేద పండితులు యాతగిరి మద్వేష్ తెలిపారు .స్థానిక గోడారి గుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో 25న పవిత్రోత్సవ విశేష పూజా కార్యక్రమాన్ని నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు స్వామి వారికి సమర్పించిన పవిత్రాలను భక్తులకు ప్రసాదంగా అందజేయబడుతుందని తెలిపారు మరుసటి రోజు జరిగే 26న ఈ విశేష హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోజు ఈ పవిత్రాలను స్వీకరించవచ్చు అన్నారు 26 ఉదయం విఘ్నేశ్వర పూజ, మండపారాధన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి సహస్రనామ లతో భక్తుల సహకారంతో హోమ కార్యక్రమాలు జరుగుతుందన్నారు. ప్రతి నెల శ్రవణా నక్షత్రం రోజున శ్రీదేవి భూదేవి సహిత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్లకు విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈనెల 26న హోమ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు పాల్గొనదలచిన వారు 9640 662837 మరియు 98484 84192 లో సంప్రదించవలసిందిగా కోరారు. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుంది. పవిత్రోత్సవ పూజా సేవ కార్యక్రమం తో పాటు హోమంలో పాల్గొనే భక్తులు వారి గోత్రనామాల ను ముందుగా తెలియపరచవలసిందిగా మద్వేష్ కోరారు.

## ఎంపీ సాన సతీష్ జన్మదిన వేడుక ల్లో వికలాంగులకు స్టీల్ హాట్ బాక్సులు పంపిణీ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) మండల కేంద్రం కరప లో బుధవారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ జన్మదిన వేడుకలు సందర్భంగా వికలాంగులకు స్టీల్ హాట్ బాక్సులు అందజేశారు. సాన సతీష్ పుట్టినరోజు సందర్భంగా కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరప సర్పంచ్ వికలాంగులకు సానా సతీష్ స్టీల్ హాట్ బాక్సులు పంపరన్నారు. కరప మెరక వీధి రామాలయం వద్ద వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, కాకినాడ పార్లమెంట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు దేవు వెంకన్న, పేపకాయల తణుకుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యం టీడీపీతోనే

### - స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై హర్షం - 2వ డివిజన్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.. ఇంటింటికీ స్వీట్లు పంపిణీ

కాకినాడ రూరల్:(జిఎస్ బి వార్త) బీసీలకు స్థానిక సంస్థల్లో తిరిగి మెరుగైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోందని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ పిల్లి దంపతులఆధ్వర్యంలో 2వ డివిజన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో 1986లో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని, 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ కోటాను 34 శాతానికి పెంచినట్లు తెలిపారు.



## అడ్డతీగలలో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



అడ్డతీగల,(జిఎస్ బి వార్త)ఆగష్టు19: 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అడ్డతీగల ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగెర్ చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ మన్యంపల్లి రామకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఫోటోగ్రాఫర్స్ అందరూ ఆయన చిత్రపటం వద్ద నమస్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస్, పి. అచ్యుత్,స్టార్ శీను,రాజు,అప్పాజీ, రవికుమార్,హర్ష పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి

### అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారాఎన్నికల సన్నద్ధత పై దిశానిర్దేశం



కాకినాడ,ఆగస్టు 19: (జిఎస్ బి వార్త) : త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ, పురపాలక ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ల రూపకల్పన,పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మౌలిక వసతుల కల్పన తదితర ఎన్నికల సన్నద్ధత కార్యక్రమాలను నిర్దేశిత కాలపరిమితి లో పూర్తి చేసి, ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునీత,రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డా. ఏ. మల్లికార్జున,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనరేట్ డైరెక్టర్ పి.సంపత్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక సంస్థలు,పురపాలక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితా రూప కల్పన నుంచి పోలింగ్ కేంద్రాల గుర్తింపు,తనిఖీ, మౌలిక వసతుల కల్పన వరకు చేపట్టాల్సిన ప్రతి కార్యక్రమాన్ని కాలపరిమితి తో పూర్తి చేయాలని అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల అధికారులు దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీఓలు,పంచాయితీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధతపై పలు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 385 గ్రామ పంచాయతీలు,5 పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కు అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా రూపక ల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు మొదటి దశ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల నమో దు, సంబంధిత వివరాల సేకరణ కోసం ఇంటింటి సర్వే ప్రక్రియ ఆగస్టు 18వ తేదీ నుంచి ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఈ ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి, అత్యంత ఖచ్చితత్వంతో ఓటర్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితానే భవిష్యత్తు లో రిజర్వేషన్లు,సీట్ల కేటాయింపు లకు కీలక ప్రాతిపదికగా ఉంటుందని, అందువల్ల ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాబితాలను రూపొందించాలని స్పష్టం చేశారు.ఓటర్ల కుల ధృవీ కరణ ప్రక్రియ లో అవసరమైన సహాయాన్ని రెవెన్యూ శాఖ, గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోల నుంచి పంచాయతీ కార్యదర్శులు పొందాలని సూచించారు. ఇంటింటి సర్వే ప్రక్రియను ఆగస్టు 22 నాటికి పూర్తి చేయాలని,ఆగస్టు 23,24 తేదీలలో సంబంధిత మార్కింగ్ కాపీలను సమగ్రం గా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఆగస్టు 25న ముసాయిదా ఓటర్ల జాబితాను సంబంధిత పంచాయతీ నోటీసు బోర్డులపై ప్రదర్శించాల న్నారు. ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నవారు ఆగస్టు 26, 27, 28 తేదీ లలో సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా సమర్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అందిన అభ్యంతరాలపై ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు (ఐదు రోజులపాటు) విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సెప్టెంబర్ 3 నుంచి 6 వరకు గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితాను చదివి వినిపించి,ధ్రువీకరణ (వాలిడేషన్) ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.. సెప్టెంబర్ 7 నాటికి తుది ఓటర్ల జాబితాను ప్రకటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపీడిఓ లు ఈ చట్ట బద్ధమైన ప్రక్రియను అత్యంత బాధ్యతతో పర్యవేక్షించాలని,ప్రతి 2 నుంచి 3 గంటలకు ఒకసారి క్షేత్రస్థాయి పురోగతి ని సమీక్షించాలనిఆదేశించారు జిల్లాలో మొత్తం 4,554 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం లో సుమారుగా 150 నుంచి 200 వరకు పోలింగ్ కేంద్రాలు ఉండే అవకాశం ఉన్నందున,ఎం పి డి ఓ లు ఆయా పోలింగ్ కేంద్రాలను స్వయంగా భౌతికంగా పరిశీలించాలని ఆదే శించారు. శిథిలావస్థ కు చేరిన భవనాలు,అనువైన భవనాలు అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి, సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయాలనిసూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు,మరుగుదొడ్లు, తాగునీరు,విద్యుత్ సరఫరా తదితర కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ర్యాంపులు,మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేని కేంద్రాలలో అవసరమైన సివిల్ పనులకు ఇప్పటి నుంచే ప్రతిపాదనలు రూపొందించి,అనుమతులు పొందిన వెంటనే పనులను ప్రారంభించా లని సూచించారు.

ఆగస్టు 21 నాటికి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను సిద్ధం చేయాలని,ఆగస్టు 23న ప్రచురించాలని ఆదేశిం చారు.పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 26లోపు స్వీక రించి, వాటిపై సమగ్ర పరిశీలన అనంతరం ఆగస్టు 31 నాటికి తుది పోలింగ్ కేంద్రాల జాబితా ను ప్రకటించాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు,సిబ్బందికి సాధారణ సెలవులు మంజూరు చేయబడవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత సున్నితమైనది,చట్టబద్ధమైనది గా ఉన్నందున ప్రతి అధికారి,సిబ్బంది బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎంపీడిఓ లు,పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సన్నద్ధత కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు,సిబ్బందికి ఎన్నికల విధులు,నిబంధనలు,ప్రక్రియలపై త్వరలో ప్రత్యేక శిక్షణా కార్య క్రమాలు నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంలో ఖచ్చితత్వం, పారదర్శకత,సమన్వ యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వివివి ఎస్ లక్ష్మణరావు,జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిషేధిత భూ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక 22-ఏ మేళా

### - ఆర్డీవో కె ఆనంద రావు



కొవ్వూరు (జిఎస్ బి వార్త) : కొవ్వూరు డివిజన్ పరిధిలో ఉన్న 22-ఏ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న ప్రత్యేక 22-ఏ మేళా నిర్వహించనున్నట్లు కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. ఆనందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 22 శనివారం ఉదయం 11 గంటల నుంచి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ఈ మేళా జరుగుతుందని పేర్కొన్నారు. కొవ్వూరు డివిజన్‌లోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 22-ఏ నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీదారులు అవసరమైన పత్రాలతో మేళాకు హాజరై దరఖాస్తులు సమర్పించవచ్చని ఆర్డీవో తెలిపారు.

## వనదుర్గమ్మ ఆవయంలో ఈనెల 22 నుండి 28 వరకూ శ్రావణమాస ప్రత్యేక పూజలు



అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగష్టు - 19 : రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మ తల్లి ఆలయంలో ఈనెల 22 నుండి 28 తేదీ వరకూ శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించుటకు దేవస్థానం వైధిక కమిటీ ఈమేరకు నిర్ణయించింది. శ్రావణ శుద్ద దశమి శనివారం నుండి శ్రావణ శుద్ద పౌర్ణమి శుక్రవారం వరకూ 7 రోజులపాటు అమ్మవారి ఆలయంలోషఈ వేడుకలు జరగనున్నాయి.ప్రత్యేక పూజలు ప్రారంభోత్సవ రోజైన 22 తేదీ శనివారం ఉదయం 8.30 గంటల నుండి గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరుణలు, మంటపారాధనలు, నవగ్రహలింగార్చన, జపములు, చండీపారాయణలు, మూలమంత్రజపములు, నవవారార్చన,సూర్యనమస్కారములు, కౌమధిపూజలు (బాల), సువాసినీ పూజ, కలశస్థాపన, మంటపారాధనలు, అగ్ని ప్రతిష్టాపన తదితర పూజలు వైభవంగా నిర్వహిస్తారు. ప్రతీరోజూ ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి పారాయణ నిర్వహిస్తారు. ప్రతీరోజూ సాయంత్రం 4 గంటల నుండి లక్ష కుంకుమార్చన, చండీహోమం నిర్వహిస్తారు. తర్వాత మహానివేదన, నీరాజన మంత్రపుష్పములు కార్యక్రమం జరుగుతాయి. దేవస్థానం వేధ పండితులు, వ్రత పురోహితులు, అర్చకులు, చండీ పారాయణదారులు తదితరుల ఆద్వర్యంలో చండీ యాగం జరుగుతుంది. అమ్మవారికి సారె సమర్పణ ఈనెల 22 తేధీన శనివారం ఉదయం 10 గంటలకు వనదుర్గమ్మ తల్లికి పట్టువస్త్రాలు, పూలు, పళ్ళు, గాజులు, పసుపు, కుంకుమ, పిండివంటలతో "సారె" సమర్పణ కార్యక్రమం దేవస్థానం వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు పాల్గొనెలా ఏర్పాట్లు చేపట్టుచున్నారు. వివిధ అవతారాలలో ఈనెల 22 నుండి, 28 వరకూ వనదుర్గమ్మ తల్లి వివిధ అవతారాలలో భక్తులకు దర్శణమివ్వనున్నారు. 22 తేధీన శ్రీ బాల అమ్మవారు, 23 తేధీన శ్రీ సరస్వతీ దేవి, 24 తేధీన శ్రీ అన్నపూర్ణా దేవి, 25 తేధీన శ్రీ మహాలక్ష్మీ దేవి, 26 తేధీన శ్రీ గాయత్రీ దేవి, 27 తేధీన శ్రీ వారాహి మాత, 28 తేధీన శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్లుగా భక్తులకు దర్శణమిస్తారు. 28 తేధీ ఆఖరు రోజున ఉదయం 11 గంటలకు జరిగే చండీహోమం పూర్ణాహుతితో శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి.

## కొంగోడు వేంకటేశ్వరస్వామి ఆలయం లో చోరి

### కేజీ వెండి, 10గ్రాములు బంగారం దొంగలు పట్టికెళ్లారు



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కొంగోడు లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం లో సుమారు కేజీ వెండి (1070)గ్రాములు, 10గ్రాములు బంగారు మంగళ సూత్రాలు గుర్తు తెలియని దొంగలు అపహరించారని ఆలయ ధర్మకర్త లు పిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి ఈ దొంగతనం జరగగా బుధవారం ఉదయం ఆలయ అర్చకులు స్థానిక గ్రామపెద్దలు కు తెలిపారు. ఈ దొంగతనం పై పోలీస్ లు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## -గ్రేట్ గ్రీన్ వాల్, నగర వనాలు, తాటి తోపుల పనుల వేగవంతానికి చర్యలు.

### కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.



కాకినాడ,ఆగస్టు 19 (జిఎస్ బి వార్త) : జిల్లాలో పర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపుతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా సముద్ర తీర ప్రాంతంలో చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా అటవీ అధికారి ఎన్. రామచంద్ర రావు, పాడా ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సముద్ర తీర ప్రాంతంలో 'గ్రేట్ గ్రీన్ వాల్' నిర్మాణం, నగర వనాలు,తాటి తోపుల ఏర్పాటు పనుల పురోగతి తో పాటు 'నేషనల్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్' ఏర్పాటుకు అవసరమైన స్థల గుర్తింపు తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రాజెక్టుల వారీగా ఇప్పటివరకు జరిగిన పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. తీర ప్రాంతాల్లో తుఫానుల ఉద్ధృతిని తట్టుకునేందుకు, తీర కోతను నివారించడం తో పాటు జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు సముద్ర తీర వెంబడి 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును వేగవంతం చేయాలన్నారు.దీనికి అనుబంధంగా తీర ప్రాంతాల్లో విస్తృతంగా తాటితోపులను పునరుద్ధరించడం కొత్తగా నాటడం వంటి కార్యక్రమాల ను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు.తాటి చెట్లు తీర ప్రాంతాల రక్షణకు ప్రకృతి సిద్ధమైన అడ్డుగోడలు గా పనిచేస్తాయని,స్థానిక ఉపాధికి కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు. నగర వాసులకు కాలుష్య రహిత వాతావరణం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనుకూలమైన ప్రాంతాలను అందించే ఉద్దేశంతో చేపట్టిన'నగర వనాలు' ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గుర్తించిన స్థలాల్లో మొక్కల పెంపకం, అవసరమైన రక్షణ వలయాలు, మౌలిక వసతుల కల్పనపై అటవీ శాఖ అధికారులకు తగు చర్యలు చేపట్టాలన్నారు. 'నేషనల్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్' ఏర్పాటుకు అవసరమైన అనువైన భూమిని తక్షణమే గుర్తించాలని సూచించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, ప్రయాణికులకు ప్రజలకు కేంద్ర స్థానంగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగ కుండా ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికలను అందజేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాడా పీడీ డా. ఎన్ శివరామ్ ప్రసాద్, వివిధ ప్రాంతాల ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడపోర్టును జాతీయ రహదారి 216 తో అనుసంధానం..

### నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణానికి కసరత్తు..



కాకినాడ,ఆగస్టు 19:(జిఎస్ బి వార్త) : కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్పలంక వద్ద ఉన్న జాతీయరహదారి వరకుసుమారు5కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారి ని నిర్మించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు... కాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి సంఖ్య 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించేందుకు బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన.. భాగస్వామ్య శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ అధికారి బి. కృష్ణమూర్తి..ఈకాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించే ప్రాజెక్టు కు సంబంధించి గత జూలై నెల లో గౌరవ ప్రజాప్రతినిధుల తో నిర్వహించిన మొదటి సమావేశంలో సూచించిన సూచనలు,ఇందుకు అను గుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాల సమగ్ర నివేదికపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్పలంక వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారిని నిర్మించడంజరుగుతుందన్నారు.ప్రస్తుతం పోర్టు నుండి వచ్చే సరుకు రవాణా వాహనాలు కాకినాడ నగరం గుండా సుమారు 27 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని,దీనివల్ల సమయం,రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. కొత్తగా నిర్మించనున్న ఈ ఐదు కిలోమీటర్ల రహదారి వల్ల రవాణా దూరం 22 కిలోమీటర్లు తగ్గడమే కాకుండా,ప్రయాణ సమయం 30 నుండి 40 నిమిషాల వరకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు,రహదారి భద్రత మెరుగుపడటం,ఇంధన ఆదా,పర్యావరణకాలుష్యం తగ్గడం,స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రహదారి మార్గనిర్ణయం, భూసేకరణ వంటి అంశాల లో పర్యావరణ, చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగాపాటించాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ పోర్టు, రైల్వే, అటవీ, మత్స్యశాఖ అధికారులు సూచించిన సూచనలను.. ఎన్.హెచ్.ఏఐ అధికారులు సిద్ధం చేసిన అలైన్మెంట్ తో మరోక దఫా సరిచూసు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. సంబంధితశాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పే నాయక్ ఇతర భాగస్వామ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలి

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆలయ అభివృద్ధి ప్రతిపాదనలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష



అమలాపురం (జిఎస్ బి వార్త) : భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశం మందిరంలో శ్రీవత్స ఫౌండర్ సీఈవో బమిడిపాటి కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాడపల్లి ఆలయ అభివృద్ధికి సంబంధించి రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్‌ను సమగ్రంగా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆలయ ప్రస్తుత పరిస్థితి, భక్తుల రాకపోకలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, భవిష్యత్‌లో పెరిగే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు వివరాలు సమర్పించారు. మాస్టర్ ప్లాన్‌లో ఆలయ ప్రాంగణ అభివృద్ధి, భక్తుల రాకపోకలకు అనుగుణంగా రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్యం, క్యూలైన్ వ్యవస్థ, భక్తుల విశ్రాంతి ప్రాంతాలు, వాహనాల నియంత్రణ, పచ్చదనం, పరిసరాల సుందరీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, రద్దీ సమయాల్లో భక్తుల నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లను మాస్టర్ ప్లాన్‌లో పొందుపరచాలని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులకు అనుకూలంగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం తదితర అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, అవసరమైన మార్పులు, చేర్పులు చేసి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతిపాదనలను పరిశీలించి, సాధ్యాసాధ్యాలను అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు. వాడపల్లి ఆలయ అభివృద్ధి పనులు భక్తుల సౌకర్యాలతో పాటు ప్రాంతీయ పర్యాటక అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్‌ను నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అమలాపురం ఆర్డీవో జి వి వి సత్యనారాయణ, దేవాదాయ శాఖ అధికారి వి సత్యనారాయణ,జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు, అగ్నిమాపక శాఖ అధికారి పార్థసారథి, ఆత్రేయపురం ఎమ్మార్వో టి. రాజేశ్వరరావు,ఇండస్ట్రీస్ జిఎం అరుణ జిఐఎస్ కోఆర్డినేటర్ లీర్తి, ఇంజినీరింగ్ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మునగాల -కూనవరం ఆర్ అండ్ బి పై వరి నారు ఊడ్చిన వైసిపి నాయకులు..

కోరుకొండ, ఆగస్టు 19 (జి.ఎస్.బి వార్త) : కోరుకొండ మండలం మునగాల వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై ప్రజలు ప్రయాణికులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వినూత్నంగా వరినట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. కోరుకొండ కాపవరం సెంటర్ నుండి ముగ్గుళ్ల వరకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ అధ్వానంగా ఉండటంతో రోడ్డుపైనే వరినట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునగాల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మండపాక శ్రీనివాస్, కూనవరం ఎంపీటీసీ సభ్యులు నల్లమోలు భాస్కర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ రైతు విభాగం అధ్యక్షులు మండపాక కోటేశ్వరరావు,అయిల ఉపేంద్ర, కడియాల లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ రోడ్డును నిర్మాణం చేయలేకపోయారని ఆరోపించారు. కొండలలో రోడ్లు వేశామని గొప్పలు చెప్పుకోవడం కాదని వాటితో పాటు ప్రజలు తిరిగే చోట ముఖ్యమైన రోడ్లు కూడా వేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తే రెండు సంవత్సరాల్లో రోడ్డు వెయ్యలేకపోవటం వారి అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఈ రోడ్డులో ఆర్టీసీ బస్సు నిలిచిపోయి, ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం చేయకపోతే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. వరి నాట్లు వేసే సమయానికి ఆర్ అండ్ బి సిబ్బంది పోలీసులు ఇక్కడికి చేరుకున్నారు. వేసిన నాట్లను జెసిబి తో తొలగించారు. రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.